అందరి దృష్టి షమీపైనే

- నేడు ఇంగ్లండ్‌తో తొలి టి20
- రాత్రి 7.00గం.లకు

6

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 170 | విజయవాడ, బుధవారం 22 జనవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 22 January 2025 | Rs



లెనిన్ శతవర్ధంతి ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

దండకారణ్యంలో భద్రతా బలగాల కూంబింగ్, మావోయిస్ట్ సీనియర్ నేత చలపతి (ఇన్‌సెట్‌లో)

ఒడిశా - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భారీ 'ఎన్‌కౌంటర్'

వెయ్యి మంది జవాన్లతో చుట్టుముట్టి కాల్పులు

- చలపతి సహా 29 మంది కాల్చివేత
- అడవి బిడ్డలపై అనధికార యుద్ధం
- ఈ నెలలోనే ఇప్పటికి 40 దాటిన ఎన్‌కౌంటర్ మృతులు

న్యూఢిల్లీ / ఛత్తీస్‌గఢ్ : మావోయిస్టుల ఏరివేత పేరుతో అడవి బిడ్డలపై అనధికార యుద్ధం కొనసాగుతోంది. వరుస ఎన్‌కౌంటర్లతో దండకారణ్యం రక్తసిక్తమవుతున్నది. భద్రతా బలగాల పద ఘట్టనలు, ఆంక్షలతో అడవి బిడ్డలు భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. తాజాగా ఒడిశా - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని గరియాబండ్ జిల్లాలో భద్రతా బలగాలు చేపట్టిన 'ఆపరేషన్'లో 29 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నెల 19వ తేదీ (ఆదివారం) రాత్రి ప్రారంభమైన ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. తాజా ఎన్‌కౌంటర్‌లో 14 మంది చనిపోయినట్లు పోలీసులు చెబుతున్నా.. వివిధ మీడియా సంస్థల కథనాల ప్రకారం..29 మంది చనిపోయినట్లు సమాచారం. మృతుల్లో మావోయిస్టు పార్టీ సీనియర్ నేత చలపతి కూడా ఉన్నట్లు గరియాబండ్ జిల్లా ఎస్పీ నిఖిల్ రాకేచ మంగళవారం తెలిపారు. భద్రతా బలగాలు మావోయిస్టులను మరోమారు కోలుకోలేని దెబ్బతీశాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సామాజిక మాధ్యమాల్లో సంబరంగా ప్రకటించారు. 2026 మార్చినాటికల్లా నక్సల్స్ రహిత భారత్ సాధిస్తామన్నారు. అయితే ఇవన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లేనని పౌర హక్కుల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. శ్రమ జీవులు, ఆదివాసీలు, అణగారిన జనం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు తుపాకీ గొట్టం ద్వారానే పరిష్కారం లభిస్తుందన్న తప్పుడు పంథాలో పయనించి అడవిబాట పట్టినవారిని అహింసాయుత చర్చల ద్వారా సన్మార్గంలోకి తీసుకురావాల్సిన పాలకులు కన్నుకు కన్ను పన్నుకు పన్ను విధానాన్ని అనుసరించడం దారుణమన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మావోయిస్టుల ఏరివేత పేరుతో అనధికార యుద్ధం సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మృతుల్లో కీలక నాయకులు

మంగళవారం నాటి ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు మరణించినట్లు సమాచారం. వీరిలో కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి (60) అలియాస్ జైరామ్ కూడా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాకు చెందిన చలపతి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై తిరుపతిలోని అలిపిరి వద్ద జరిగిన దాడి కేసులో సూత్రధారిగా అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆయన తలపై ప్రభుత్వం రూ.కోటి రివార్డు ప్రకటించివుంది. చలపతితో పాటు తెలంగాణలోని వరంగల్‌కు చెందిన కేంద్ర కమిటీ సభ్యులు, ఒడిశా రాష్ట్ర కార్యదర్శి మనోజ్ అలియాస్ బాలకృష్ణ అలియాస్ బాలన్న, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు గుడ్డూ కూడా చనిపోయినవారిలో ఉన్నట్లు తెలిసింది.

వెయ్యి మందితో చుట్టుముట్టి..

విశ్వసనీయ సమాచారం ప్రకారం..ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడల్లో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాల నుంచి సమాచారం అదడంతో ఈ నెల 19 రాత్రి సిఆర్‌పిఎఫ్, ఒడిశా ఎస్‌ఒజి, ఛత్తీస్‌గఢ్ పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా పలుమార్లు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో చనిపోయారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు, మంగళవారం జరిగిన కాల్పుల్లో 27 మంది మొత్తం 29 మంది చనిపోయినట్లుగా స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉన్నట్లు సమాచారం. దాదాపు వెయ్యి మందికి పైగా సిబ్బందితో సంయుక్త బలగాలు ఈ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలు గుర్తించి వారిని అన్నివైపుల నుంచి చుట్టిముట్టినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ రాత్రి పొద్దుపోయేవరకు కొనసాగుతోంది.

జనవరిలో ఇప్పటికే 40 మంది కాల్చివేత

కేంద్ర హోంమంత్రి అమిత్ షా మావోయిస్టులను ఏరివేస్తామంటూ పదే పదే ప్రకటనలు మిగతా 7లో

యుజిసి ముసాయిదా రాష్ట్రాల హక్కులపై దాడి

- కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ బిందు
- ముసాయిదాను వ్యతిరేకిస్తూ కేంద్ర మంత్రికి లేఖ

7

నేషనల్ సీడ్స్ ఆఫీసు ముందు వేరుశనగ రైతుల ధర్నా

- సిబ్బందిని బయటకు పంపి కార్యాలయానికి తాళం

3

తీరానికి 'మారిటైం' ముప్పు!

- పోర్టు ప్రాక్సిమల్ ఏరియాగా 100 కి.మీ గుర్తింపు
- అన్ని పద్ధతుల్లో భూసేకరణ

2

సోషలిజం వైపు ప్రపంచం చూపు

సంక్షోభంలో పెట్టుబడిదారీ వ్యవస్థ

లెనిన్ శతవర్ధంతి ముగింపు సభలో వక్తలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభంలో ఉందని, సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. పేదరికం, నిరుద్యోగం, అసమానతలను నిర్మూలించలేకపోయిందన్నారు. ఫలితంగా ప్రపంచం సోషలిజం వైపు చూస్తుందని చెప్పారు. ఇప్పటికే శ్రీలంక, ఉరుగ్వే, బ్రెజిల్, కొలంబియా, మెక్సికో, నేపాల్‌లో వామపక్ష పార్టీలు అధికారం చేపట్టాయన్నారు. లెనిన్ శతవర్ధంతి ముగింపు కార్యక్రమం సందర్భంగా విజయవాడ లెనిన్ సెంటర్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రపంచం కమ్యూనిజం వైపు చూస్తుందన్నారు. అమెరికా ఈ రోజు ప్రపంచాన్నంతా ఏలాలని చూసిందని, ఇప్పుడు స్వీయ రక్షణలో పడిందన్నారు. సాంస్కృతిక రంగం కార్పొరేట్‌కు వ్యతిరేకంగా మారిందన్నారు. జైభీమ్ సినిమా విజయమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. చంద్రబాబు విజన్-2047తో భ్రమలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి ఐదేళ్లలో సాధించాల్సిన అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. విజన్ - 2020లో బిపిఎల్ కుటుంబాలు 20 శాతం ఉన్నట్లు చెప్పారు. ఇప్పుడూ 18 శాతం ఉన్నారని పేర్కొన్నట్లు చెప్పారు. ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయన్నారు. అదాని అశ్వమేధయాగం చేస్తున్నారని, ఇందుకు మోడీ, అమిత్ షా రక్షకులుగా ఉన్నారని చెప్పారు. పి3 విధానంలో ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేశారని, పి4లో ప్రజల ఆస్తులను కూడా ప్రైవేటుపరం చేస్తారని అన్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోయిందని, దీంతో మార్కెట్‌లో సరుకులు నిల్వలు పేరుకుపోతున్నాయని, ఆదాయాలు పెంచడమే ఇందుకు పరిష్కారమని కార్పొరేట్ పత్రికల్లో సంపాదకీయాలు ప్రచురించినట్లు తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మద్దతు తెలిపిన అంతర్జాతీయ నాయకుడు లెనిన్ అని చెప్పారు. అదే స్ఫూర్తి దేశంలో సోషలిజం సాధించడానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. వామపక్ష పార్టీలు అన్నీ ఒక వేదికపైకి వచ్చి లెనిన్ స్ఫూర్తితో దేశంలో బలమైన కమ్యూనిస్టు ఉద్యమం నిర్మించనున్నట్లు చెప్పారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచంలో పేద, ధనిక తేడా ఉన్నంత వరకూ కమ్యూనిజం ఉంటుందని తెలిపారు. ప్రపంచ శాంతి, పురోగతి మార్క్సిజం, లెనినిజంపై ఆధారపడి ఉంటుందన్నారు. సమసమాజం ఏర్పడినప్పుడే అందరూ ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. ధనిక దేశమని చెప్పుకునే అమెరికాలోనూ ఈరోజు పేదరికం ఉందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు ఎవరూ పాల్గొన లేదన్నారు. సమాజం పురోగతి చెందాలంటే కమ్యూనిస్టుల బలం పెరగాలని, కార్మికుల పోరాటాలు పెరగాలని తెలిపారు. ప్రజా పోరాటాలను లెనిన్ స్ఫూర్తితో మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు పి ప్రసాద్, సిపిఐ (ఎంఎల్) నాయకులు జాస్తి కిషోర్‌బాబు, ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు పివి సుందరరామరాజు, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు డి హరినాథ్, రివల్యూషనరీ సోషలిస్ట్ మిగతా 7లో

దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ గుబులు

- సెన్సెక్స్ 1235 పాయింట్ల పతనం
- రూ.7.1 లక్షల కోట్లు ఆవిరి
- డాలర్‌తో రూపాయి భారీగా క్షీణత

ముంబయి : దలాల్ స్ట్రీట్‌ను ట్రంప్ టారీఫ్ భయాలు గడగడలాడించాయి. మంగళవారం కుప్పకూలిన మార్కెట్ల వల్ల ఒక్క పూటలోనే రూ.లక్షల కోట్ల సొమ్ము హరించుకుపోయింది. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టడంతో త్వరలోనే టారీఫ్‌లు పెంచొచ్చనే అంచనాలతో అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకుంది. దీంతో బిఎస్‌ఇ సెన్సెక్స్ 1,235 పాయింట్లు లేదా 1.60 శాతం పతనమై 75,838కు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 50 సూచీ 320 పాయింట్లు లేదా 1.37 శాతం కోల్పోయి 23,024 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ ఒక్క సెషన్లోనే రూ.7.1 లక్షల కోట్లు ఆవిరై.. రూ.424.11 లక్షల కోట్లకు పరిమితమైంది. సోమవారం ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం పలు కీలకనిర్ణయాలు తీసుకున్నారు. పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోపై 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. భారత్ సహా ఇతర దేశాలపైనా సుంకాలు విధిస్తామని గతంలో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారోనన్న ఆందోళనలు భారత మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దేశీయంగా భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం చోటు చేసుకుంటుంది. అనేక అంతర్జాతీయ, జాతీయ ఏజన్సీలు దేశ జిడిపి అంచనాలకు వరుసగా కోత పెట్టడం ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే 2024 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో జిడిపి 5.4 శాతానికి పరిమితమై.. దాదాపు రెండేళ్ల కనిష్టానికి పడిపోయిన విషయం తెలిసిందే. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల వేళ వచ్చేనెల ఒకటో తేదీన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వినియోగం, జిడిపి పడిపోతున్న వేళ కేంద్రం ఎలాంటి ప్రకటనలు చేస్తుందనే విషయంపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరోవైపు విదేశీ ఇన్వెస్టర్లు అమెరికా మార్కెట్ వైపు మిగతా 7లో

మే 3 నుంచి గ్రూప్-1 మెయిన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) గ్రూప్-1 మెయిన్ పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు జరుగుతాయని ఎపిపిఎస్‌సి కార్యదర్శి ఐ నరసింహమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3వ తేదీ తెలుగు (క్వాలిఫైంగ్ న్యాచుర్), 4వ తేదీ ఇంగ్లీష్ (క్వాలిఫైంగ్ న్యాచుర్), 5వ తేదీన పేపర్-1, 6వ తేదీ పేపర్-2, 7వ తేదీ పేపర్-3, 8వ తేదీ పేపర్-4, 9వ తేదీ పేపర్-5 పరీక్షలు జరుగుతాయి. అన్ని పరీక్షలు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని కార్యదర్శి పేర్కొన్నారు. 2024 ఏప్రిల్ 12న 89 గ్రూప్-1 పోస్టులకు నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్ష నుంచి మెయిన్స్‌కు 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. మెయిన్స్ పరీక్షను విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, అనంతపురం కేంద్రాల్లో నిర్వహించనుంది.

అమరావతిలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్

- దావోస్‌లో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతిలో ఏర్పాటుచేయనున్న గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (జిఎల్‌సి) భవిష్యత్తు నాయకులను సిద్ధం చేయడానికి దోహదపడుతుందని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. నాయకత్వ వికాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన ఐఎండి బిజినెస్ స్కూల్, జిఎల్‌సి మధ్య అవగాహన కలిగిందన్నారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో (డబ్ల్యుఇఎఫ్) మంగళవారం భారత పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) నిర్వహించిన గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్ ప్రత్యేక సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో విజయం సాధించి గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్లుగా ఎదిగే సత్తా భారతీయుల్లో ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరికీ ఆమోదయోగ్యమైన ఏకైక కమ్యూనిటీగా భారతీయులు గుర్తింపు పొందారన్నారు. మానవ వనరుల లభ్యత రాష్ట్రానికి ప్లస్ పాయింట్ అని, భారతీయ పారిశ్రామిక వేత్తలు ముఖ్యంగా రాష్ట్రం నుంచి ఎంతోమంది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడుతున్నారని వారంతా తమ ప్రతిభతో రాణిస్తున్నారని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. దేశం అందించిన సేంద్రీయ వ్యవసాయం ప్రపంచ సమాజానికి ఒక వరమన్నారు. పి4 మోడల్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్యాన్ని ఇటు పాలనలో తీసు కొచ్చామన్నారు. హరిత పారిశ్రామికీకరణ, డీప్ - టెక్-ఇన్నోవేషన్, సమ్మిళిత నాయకత్వంపై దృష్టి సారించామన్నారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషిచేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడిం చారు. ఇంధన సంస్కరణలు కూడా సుస్థిర అభివృద్ధికి ఒక ఉదా హరణగా ఆయన పేర్కొన్నారు. సౌర, పవన విద్యుత్తు ఉత్పత్తిలో గణనీయమైన పురోగతిని సాధించామని ఇంధన ఖర్చులు తగ్గించగలిగామని చంద్రబాబు తెలిపారు. సుస్థిర లక్ష్యాలను సాధిం చేందుకు మిషన్-మోడ్ విధానంతో రాష్ట్రాన్ని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలనేది తన ఉద్దేశంగా సిఎం వెల్లడించారు. 2030 నాటికి 500 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటి) గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడానికి ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులు ఆకర్షించామని, ఇది జాతీయ లక్ష్యంలో 30 శాతమని సిఎం పేర్కొన్నారు. దేశంలో పునరు త్పాదక ఇంధన ఆశయాలను వేగంగా సాధించేలా జాయింట్ వెంచర్‌గా నెలకొల్పుతున్న 21 బిలియన్ డాలర్ల విలువైన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ఇటీవల విశాఖలో ప్రధాని శంకుస్థాపన చేశారని తెలిపారు. అదనంగా బయో ఫ్యూయల్ రంగంలో రిలయన్స్ రూ.65 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో పెడుతోందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనేది తమ విధానమని, పారిశ్రామిక వేత్తలకు, ఇంధన వ్యయాలను మరింత తగ్గించేలా నిరంతర పరిశోధనలు - అభివృద్ధికి తమ మద్దతు ఉంటుందని సిఎం హామీని చ్చారు. ఈ సందర్భంగా 1995 నుంచి నేటి వరకు సిఐఐతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.

దావోస్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్త విన్సెంట్‌తో చర్చిస్తున్న సిఎం చంద్రబాబు

దిల్ రాజు ఇల్లు, కార్యాలయాల్లో ఐటి సోదాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ దిల్ రాజు ఇల్లు, కార్యాలయాల్లో ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ జూబ్లిహిల్స్, బంజారాహిల్స్‌లోని దిల్ రాజు ఇళ్లతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వివిధ పత్రాలను పరిశీలించారు. అనంతరం, దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లి బ్యాంక్ లాకర్లను పరిశీలించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, 'పుష్ప 2' చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలోనూ ఐటి సోదాలు జరిగాయి. ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో అధికారులు తనిఖీలు నిర్వహించారు.

కెఆర్‌ఎంబి సమావేశం అనంతరం ఇరు రాష్ట్రాల అధికారులతో మాట్లాడుతున్న చైర్మన్ అతుల్ జైన్

ప్రస్తుత విధానాన్నే కొనసాగించాలి

- కృష్ణా బోర్డును కోరిన ఎపి
- 50:50 నిష్పత్తిలో జలాలు కేటాయించండి : తెలంగాణ
- జలసౌధలో కెఆర్‌ఎంబి సమావేశం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

కృష్ణా జలాల విషయంలో ప్రస్తుతం అమలులో ఉన్న 66:34 నిష్పత్తినే కొనసాగించాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్‌ఎంబి)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71 శాతం వాటా రావాల్సి ఉందని, కేటాయింపులు ఖరారయ్యేంతవరకూ 50:50 నిష్పత్తిలో రెండు రాష్ట్రాలకూ నీటి పంపకాలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. జలసౌధలోని కెఆర్‌ఎంబి కార్యాలయంలో కెఆర్‌ఎంబి సమావేశం చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఇఎన్‌సి వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇఎన్‌సి అనిల్‌కుమార్, ఇరు రాష్ట్రాల ఇంజనీర్లు, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రెండు రాష్ట్రాలకూ కృష్ణా జలాల విడుదల, ఇప్పటి వరకు వినియోగం, జలాశయాల్లో నిల్వలు, కృష్ణా నది పరివాహకం ప్రాంతంలో టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు, శ్రీశైలం జలాశయాల ఆనకట్టల మరమ్మతులు, బోర్డుకు నిధుల కేటాయింపు, రెండు రాష్ట్రాలు నిర్మిస్తోన్న ప్రాజెక్టులపై పరస్పర మిగతా 7లో

ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జి

ముంబయి : బాలీవుడ్ నటులు సైఫ్ అలీఖాన్ మంగళవారం లీలావతి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ నెల 16న బాంద్రాలోని తన నివాసంలో కత్తిపోట్లకు గురికావడంతో సైఫ్ ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. షరీఫుల్ ఇస్లాం షాజాద్‌గా గుర్తించిన నిందితుడు కత్తితో దాడి చేయడంతో వెన్నెముక, ఛాతీ వంటి ఆరు ప్రదేశాల్లో సైఫ్‌కు గాయాల య్యాయి. 2.5 మిల్లీమీటర్ల కత్తి ముక్కను తొలగించడానికి శస్త్రచికిత్స నిర్వహించారు. మంగళవారం డిశ్చార్జ్ సమయంలో సైఫ్ సాధారణంగానే కనిపించారు. ఆయన వెంట వ్యక్తిగత భద్రతా సిబ్బంది, పోలీసు అధికారులు ఉన్నారు. పోలీసు విచారణలో షాజాద్ బంగ్లాదేశీయుడని, విజయ్‌దాస్ పేరుతో ఇక్కడ హౌస్‌కీపింగ్ కంపెనీలో పనిచేస్తున్నాడని వెల్లడయింది. షాజాద్‌కు కోర్టు ఈ నెల 19న ఐదు రోజుల పోలీస్ కస్టడీ విధించింది.

'ఫార్మా'లో అగ్ని ప్రమాదం

- ఘటనపై విచారణకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి- పరవాడ (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా సిటీలోని మెట్రో కెమ్ ఎపిఐ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్- 4లో మంగళవారం ఉదయం సుమారు 6:40 గంటల సమయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు, పొగ ఎగిసిపడడంతో భయాందోళనలు నెలకొన్నాయి. కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ దుర్గారావు కథనం మేరకు... ఈ యూనిట్‌లో ఇటిపి ట్యాంకులు మూడో అంతస్తులో ఉన్నాయి. రెండు, మూడు రోజులు అక్కడే వేస్ట్ కెమికల్‌ను స్టాక్ చేశారు. వాటిపై సాల్వెంట్ పడడంతో అగ్నిప్రమాదం సంభవించింది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపులోకి తెచ్చారు. రాంకీ అగ్నిమాపక సిబ్బంది కూడా రంగంలోకి దిగింది. ఈ ప్రమాదం వల్ల ఎటువంటి ప్రాణనష్టమూ జరగలేదు. ఘటనా స్థలాన్ని పరవాడ డిఎస్‌పి వి.విష్ణు స్వరూప్, సిఐ మల్లికార్జునరావు సందర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ సంఘటనపై విచారణకు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆదేశాలు జారీ చేశారు

క్రిమినల్ చర్యలు తీసుకోవాలి : సిపిఎం

ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వర రావు డిమాండ్ చేశారు. ఘటనా స్థలాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమల్లో కార్మికుల ప్రాణాలను యాజమాన్యాలు గాలికి వది లేస్తున్నాయని, భద్రతా ప్రమాణాలు పాటించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. లాభాలే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గత నవంబర్‌లో ఇదే పరిశ్రమలో ప్రమాదం జరిగిందని, అప్పుడు చట్టపరమైన చర్యలు తీసుకొని ఉంటే మళ్లీ ప్రమాదం సంభవించేది కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాల పట్ల ఉదాసీనంగా ఉండడం వల్లే తరుచూ ప్రమాదాలు సంభవిస్తు న్నాయని తెలిపారు. ఘటనపై దర్యాప్తునకు సిఐటియు, ఎఐటియుసి జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి.



మెట్రోకెమ్ యూనిట్ నుంచి ఎగిసిపడుతున్న మంటలు

తీరానికి 'మారిటైం' ముప్పు!

- పోర్టు ప్రాక్సిమల్ ఏరియాగా 100 కి.మీ గుర్తింపు
- అందుబాటులో ఉన్న అన్ని పద్ధతుల్లో భూసేకరణ
- వ్యవసాయరంగ రక్షణ ఊసులేదు
- సిఆర్‌జడ్ నిబంధనల ప్రస్తావనే లేదు

పి.ఆనంద్ బాబు

అభివృద్ధికోసమంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మారిటైం పాలసీ తీరప్రాంతానికి ముప్పుగా మారుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తీర ప్రాంతం నుండి 100 కిలోమీటర్ల దూరాన్ని పోర్టు ప్రాక్సిమల్ ఏరియా (పోర్టు సన్నిహిత ప్రాంతం)గా గుర్తించడం, ఆ ప్రాంతమంతా పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యటకం, పోర్టు సిటీలు, సిఇజడ్‌లు, ఎస్ఇజడ్‌లను ఏర్పాటు చేస్తామని పేర్కొన డం దీనికి కారణం. వీటికోసం అందుబాటులో ఉన్న అన్ని మార్గాల ద్వారా భూసేకరణ చేస్తామని మారిటైం పాలసీలో చెప్పడం గమనార్హం. తీర ప్రాంత జిల్లాల్లోని 70 నుండి 90శాతం భూమి ఈ పరిధిలోకి వస్తోంది. దీంతో తీర ప్రాంతంలోని గ్రామాల ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రాంతంలో అత్యంత కీలకమైన వ్యవసా యరంగం పరిస్థితి కూడా ఇంతే! పర్యావరణ రీత్యా అత్యంత కీలకమైన మడ అడవులను, ఉప్పు భూములను కార్పొరేట్ సంస్థలు తమకు అప్పగించాలని కోరుతున్న నేపథ్యంలో సిఆర్‌జడ్ నిబంధనల ప్రస్తావనే లేకుండా పాలసీని రూపొందించడం అనేక సందేహాలకు దారి తీస్తోంది. తీరంలో అత్యంత కీలకమైన మత్స్యకారుల గురించి, వారి జీవన భద్రత గురించి కూడా పాలసీలో లేదు.

స్వర్ణాంధ్ర విజన్ 2047లో పది సూత్రాల్లో గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్ అంశాన్ని చేర్చి రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి మారిటైం క్లస్టర్‌గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం పేర్కొంది. ఈ విజన్‌కు రూట్ మ్యాప్‌గా కేంద్రం రూపొందించిన అమృత్ కాల్ విజన్ 2047 ఆధారంగా మారిటైం పాలసీని రాష్ట్రప్రభుత్వం రూపొందించింది. తీరం నుంచి వంద కిలోమీటర్లు పోర్ట్ ప్రాక్సిమల్ ఏరియా (పోర్టు సన్నిహిత ప్రాంతం)గా గుర్తించడం ఈ పాలసీలో అతి ముఖ్యమైన అంశం. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు, పోర్టు సిటీల నిర్మాణానికి, కోస్టల్ ఎకనమిక్ జోన్ (సిఇజడ్), స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఎస్ఇజడ్), లాజిస్టిక్ పార్కులు, మల్టీమోడల్ లాజిస్టిక్ పార్క్స్, ఫ్రీ ట్రేడ్ వేర్‌హౌసింగ్ జోన్స్ (ఎఫ్‌టిడబ్ల్యూజడ్), ప్రైవేట్ ఫ్రైట్ టెర్మినల్స్(పిఎఫ్‌టి) వంటి వాటిని ఏర్పాటు చేయడంతోపాటు, తీరప్రాంతంలో మారిటైం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు టూరిస్ట్ నోడ్స్, వాటర్ పార్కులు, షాపింగ్ ఏరియాలు, ఫ్లోటెల్స్ (బోట్‌లలో నిర్వహించే హోటల్స్), మెరినాస్, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు వంటివి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. పోర్టులు, పోర్ట్ ఆధారిత పరిశ్రమల కోసం ఎపి మారిటైం బోర్డు, ఎపిఐఐసి ప్రస్తుతం అమలులో ఉన్న భూసేకరణ విధానాల్లో భూములను సేకరిస్తాయని స్పష్టం చేశారు. పోర్ట్ సిటీల కోసం అవసరమైన భూములను భూసమీకరణ విధానంలోను, పట్టణ ప్రాంతాల్లో అమల్లో ఉన్న భూసేకరణ విధానాలను అనుసరించి భూములు తీసుకోనున్నట్లు ఈ పాలసీలో ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రతిపాదిత పోర్ట్ ప్రాక్సిమల్ ఏరియాను పరిశీలిస్తే ఉమ్మడి జిల్లాల ప్రకారం రాయలసీమలో ఉన్న కడప, అనంతపురం, కర్నూలు మినహా మిగిలిన 9 జిల్లాల్లోని 70 నుంచి 90 శాతం భూమి దీని పరిధిలోకి వస్తుంది. రాష్ట్రంలో దాదాపు 60 శాతం భూభాగం పిపిఎ పరిధిలో ఉంటుంది. ప్రతిపాదిత ప్రాంతంలో ప్రజలు వారి సొంత భూముల్లో చేపట్టే అభివృద్ధి పనులపై కూడా ప్రభుత్వం పలు రకాల ఆంక్షలు విధించే



అవకాశం లేకపోలేదు. ఇంత పెద్ద మొత్తం భూములు పణంగా పెట్టినా పిపిఎ ప్రాంతాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయదు. పి4 పద్ధతిలో ప్రజల భాగస్వామ్యం పేరుతో ప్రైవేటు వారి చేతుల్లో పెట్టనుంది. దీని వల్ల ఇటు ప్రభుత్వానికి గాని, అటు ప్రజలకుగాని అధికారం లేకుండా ప్రైవేటు సంస్థలకే కట్టబెడతారు. తీర ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జడ్) నిబంధనలు అనుసరించాల్సి ఉంటుంది. పాలసీలో ఈ అంశాన్ని ప్రభుత్వం పట్టించుకోలేదు.

ఇప్పటికే తీరంలో వేలాది ఎకరాల సేకరణ

రాష్ట్రంలో విశాఖ మేజర్ పోర్టు, గంగవరం, కాకినాడ డీప్ వాటర్, కాకినాడ యాంకరేజ్, రవ, కృష్ణపట్నం పోర్టుల్లో ప్రస్తుతం ఎగుమతులు, దిగుమతులు కొనసాగుతుండగా, మూలపేట, కాకినాడ గేట్ వే, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు నిర్మాణంలో ఉన్నాయి. రెండు దశల్లో 10 హార్బర్లను నిర్మించేందుకు పనులు కొనసాగుతున్నాయి. అయితే, తీర ప్రాంతంలో ఇప్పటికే పలు ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరాల సేకరణ చేసింది. వీటిలో కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిన విశాఖ - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పైడిభీమవరం, భీమునిపట్నం, అచ్యుతాపురం, నక్కపల్లిల్లో 11,300 ఎకరాలు, తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో 10 వేల ఎకరాలు, కృష్ణా జిల్లా కంకిపాడు, గన్నవరం ప్రాంతంలో 5,500 ఎకరాలు, చిత్తూరు జిల్లా ఏర్పేడు, శ్రీకాళహస్తిలలో 9,280 ఎకరాల్లో నోడ్‌ల కోసం భూమిని సేకరించారు. మరోవైపు మచిలీపట్నం పోర్టు కోసం గతంలో టిడిపి ప్రభుత్వం 12 వేల ఎకరాల ప్రైవేటు భూములు, అదనంగా మరో 16 వేల ప్రభుత్వ భూములకు పూలింగ్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ప్రకాశం తీర ప్రాంతాల్లో వాన్‌పిక్ ప్రాజెక్టు కోసం 22 వేల ఎకరాలను సేకరించారు. వీటిలో కొన్ని ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు భూములు ఉన్నాయి. కృష్ణపట్నం పోర్టుకోసం తొమ్మిది వేల ఎకరాల ప్రైవేటు భూములను రైతుల నుంచి సేకరించారు. రామాయపట్నం పోర్ట్, బిపిసిఎల్ ప్రాజెక్టుకు, ఇంటో సోలార్ ప్రాజెక్టుకు మొత్తం 11,850 ఎకరాలు సేకరిస్తున్నారు. వీటిలో వేలాది ఎకరాల భూములు వినియోగించకుండా నిరుపయోగంగా ఉన్నాయి. తాజాగా మారిటైం పాలసీలో కోస్టల్ ఎకనామిక్ జోన్‌ల కోసం 2 నుంచి 3 వేల ఎకరాల్లో కనీసం రెండింటిని విజన్ 2047 డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు, అవసరాన్ని బట్టి అదనంగా ఎన్ని అవసరమైనా సిద్ధం చేసే అవకాశం ఉంది. ఎస్ఇజడ్‌లు, పోర్ట్ సిటీలు, వేర్ హౌసింగ్ జోన్‌లు, ఇన్‌లాండ్ వాటర్ వే అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల్లో భాగంగా సోలార్, విండ్, టైడల్ ఎనర్జీ ప్రాజెక్టులు, వీటికి కావాల్సిన రోడ్లు, కాల్వలు, రైల్వే లైన్లు, ఇతర మౌలిక సదుపాయాలకు భూములు వేలాది ఎకరాల భూములు ఎపిఎంబి, ఎపిఐఐసి సేకరిస్తాయని పాలసీలో ప్రభుత్వం తెలిపింది.

'రాష్ట్ర అభివృద్ధి - ప్రత్యామ్నాయ విధానాలు'పై నేడు సదస్సు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిపిఎం 27వ మహాసభల సందర్భంగా 'రాష్ట్ర అభివృద్ధి - ప్రత్యామ్నాయ విధానాలు'పై సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ సదస్సులో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావు, ఎఎన్‌యు ప్రొఫెసర్ వి.అంజిరెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజలపై విద్యుత్ భారం మోపే 'యాక్సిస్' ప్రతిపాదనలు తిరస్కరించాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వినియోగదారులపై విద్యుత్ భారం మోపే రీతిలో యాక్సిస్ విండ్ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో విద్యుత్ పంపిణీ సంస్థలు తుది ఒప్పందం కోసం చేసిన తాజా ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రతిపాదనలను ఎపిఇఆర్‌సి తిరస్కరించాలని కోరారు. 2019లో 1,179.90 మెగావాట్ల పవన విద్యుత్‌ను యూనిట్ రూ.4.27 పైసల చొప్పున 25 ఏళ్లకు ఎపిఎస్‌పిడిఎల్‌తో అవగాహన ఒప్పందం చేసుకుని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ అనుమతి కోరిందని తెలిపారు. పోటీ బిడ్డింగ్ లేకుండా ఒప్పందం చేసుకున్నారని విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ 19.04.2024న అనుమతి నిరాకరించిందని పేర్కొన్నారు. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నిరాకరించడంపై యాక్సిస్ సంస్థ విద్యుత్ ట్రిబ్యునల్‌కు వెళ్లిందని, ఈ ఒప్పందాలను పున:పరిశీలించాలని ట్రిబ్యునల్ ఆదేశించిందని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ఆదేశాలకు వ్యతిరేకంగా డిస్కమ్‌లు సుప్రీం కోర్టుకు వెళ్లవచ్చని, కానీ కోర్టుకు వెళ్లకుండా మరలా అదే సంస్థతో ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రతిపాదనలు రూపొందించాయని వివరించారు. అవసరమైతే పోటీ బిడ్డింగ్ మార్గదర్శకాలను అనుసరించి పవన విద్యుత్ సేకరించవచ్చని అప్పట్లోనే విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ సూచించిందనీ తెలిపారు. పోటీ బిడ్డింగ్ లేకుండానే యాక్సిస్ విండ్ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో యూనిట్ ధర రూ.4.27కు నాడు ఒప్పందం చేసుకున్న విద్యుత్ పంపిణీ సంస్థలు మరలా పోటీ బిడ్డింగ్ లేకుండానే ఇప్పుడు యూనిట్ రూ.4.28కు అదే సంస్థతో ఒప్పందాలు (పిపిఎ) కుదుర్చుకోవాలని ప్రతిపాదనలు పెట్టాయని వివరించారు. ఈ ఒప్పందాల వల్ల రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులపై సుమారుగా రూ.14 వేలకోట్లకు పైగా భారం పడుతుందని తెలిపారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం యాక్సిస్ విండ్ పవర్‌తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, నిజంగా తెలుగుదేశం ప్రభుత్వానికి వినియోగదారుల విస్తృత ప్రయోజనాలపై ఆసక్తి ఉంటే డిస్కమ్‌లు నిజమైన పోటీ బిడ్డింగుల ద్వారా విద్యుత్ ఒప్పందాలు చేసుకునే విధంగా ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ పిపిఎలపై సరైన వైఖరి తీసుకుని, ఈ పిటిషన్లను విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విస్తృత వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటానికి, విద్యుత్ రంగం క్రమబద్ధంగా అభివృద్ధి చెందడం కోసం విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ పిటిషన్లపై బహిరంగ విచారణ నిర్వహించాలని, యాక్సిస్ విండ్ కంపెనీ పిటిషన్లను తిరస్కరించాలని కోరారు.

ఉగ్రవాద కాల్పుల్లో జవాను వీరమరణం

ప్రజాశక్తి -బంగారుపాళ్యం (చిత్తూరు జిల్లా)

జవాన్ కార్తీక్ (ఫైల్)

జమ్ము కాశ్మీర్‌లోని సోపోర్ ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతాదళాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంకు చెందిన ఆర్మీ జవాన్ పంగల కార్తీక్ (32) వీరమరణం పొందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రతా దళాలు ఆదివారం జలూర గుజ్జర్పటి ప్రాంతంలో ఉగ్రవాదుల స్థావరాన్ని చుట్టుముట్టారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులు జరపగా భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో కార్తీక్‌కు బుల్లెట్ తగలడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను వెంటనే వైద్యం కోసం తరలిస్తుండగానే తుదిశ్వాస విడిచారు. ముష్కరుల కోసం బలగాలు కూంబింగ్ కొనసాగిస్తున్నాయి. కార్తీక్ వీరమరణంపై శ్రీనగర్ కేంద్రంగా పనిచేసే ఆర్మీ విభాగం చినార్ కార్ప్స్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. కార్తీక్ అత్యున్నత త్యాగానికి చినార్ కార్ప్స్ సెల్యూట్ చేస్తోందని అక్కడి అధికారులు తెలిపారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. కాగా, బంగారుపాళ్యం మండలం ఎగువ రాగిమానుపెంట గ్రామానికి చెందిన వరదరాజులు మందడి, సెల్వి దంపతులకు కార్తీక్ రెండో కుమారుడు. పదేళ్ల క్రితం ఆర్మీలో చేరారు. ప్రస్తుతం కాశ్మీర్‌లో విధులు పని చేస్తున్నారు. కార్తిక్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కార్తీక్ భౌతికకాయం మంగళవారం రాత్రికి స్వగ్రామానికి చేరుతుందని, బుధవారం అత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. తహశీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, సిఐ శ్రీనివాసులు జవాన్ ఇంటి వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. జవాన్ మృతికి చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల జాబితాలో చేర్చింది. గాజు గ్లాస్ గుర్తును రిజర్వు చేసింది. ఈ మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం లేఖ పంపింది.

నేటి ఆందోళన వాయిదా

- డిపిసి జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ లెక్చరర్లకు అడ్డదారిలో పదోన్నతులు కల్పించారని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు డిపిసి జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ వెల్లడించింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గురవయ్య, దేవరకొండ మురళీధర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీనియర్లకు న్యాయం చేసేందుకు హైస్కూల్ ప్లస్‌ల స్థానంలో ఏర్పడబోయే ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ప్రిన్సిపల్స్‌గా సర్దుబాటు చేసి ప్రమోషన్ కల్పించే విధంగా ఇంటర్మీడియట్ కమిషనర్ కృతికా శుక్లా హామీ ఇచ్చారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

కల్లు గీత కార్మికులకు 335 మద్యం షాపుల రిజర్వేషన్లు ఖరారు : జిఓ నెం. 13 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం కల్లు గీత కార్మికులకు 335 మద్యం షాపులు కేటాయించింది. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ పాలసీ 2024-26లో ఆయా వర్గాలకు కేటాయింపులు గురించి ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఈ మేరకు జిల్లాల వారీ రిజర్వేషన్ కేటాయింపులను మంగళవారం జిఓఎంఎస్ నెంబరు 13ను విడుదల చేసింది. గౌడ కులానికి 59, ఈడిగలకు 67, గౌడలకు 78, గమళ్లకు 5, కళాళిలకు 1, గౌండ్లకు 9, శ్రీశాయనకు 14, సెగిడిలకు 8, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల శెట్టి బలిజలకు 79, యాటలకు 15 మద్యం షాపులను ప్రభుత్వం కేటాయించింది.

విధుల్లో భాగంగానే ప్రకటనల జారీ

- ఐ అండ్ పిఆర్ మాజీ కమిషనరు విజయ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి

అధికారిక విధుల్లో భాగంగానే మీడియాకు ప్రకటనల జారీ నిర్ణయం తీసుకున్నట్లు సమాచార, పౌర సంబంధాలశాఖ గత కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి తరపు న్యాయవాది వి మహేశ్వరరెడ్డి హైకోర్టులో వాదించారు. విధి నిర్వహణలో పిటిషనర్ ఎలాంటి అనుచిత లబ్ధి పొందలేదన్నారు. అధికారికంగా తీసుకున్న నిర్ణయాలకు నేరాన్ని ఆపాదించడానికి వీల్లేదన్నారు. నియామకాల్లో అక్రమాలు జరిగాయని, ఒక మీడియాకు ప్రకటనలు ఇచ్చారంటూ ఎసిబి నమోదు చేసిన కేసును సవాల్ చేస్తూ విజయ్‌కుమార్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అవినీతి నిరోధక చట్టంలో సెక్షన్ 17ఎను చేర్చడాన్ని వ్యతిరేకించారు. పాఠకాదరణ, పత్రిక అమ్మకాలను ప్రామాణికంగా తీసుకునే యాడ్స్ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కేసులో పిటిషనర్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఎసిబి వాదనల నిమిత్తం విచారణ ఈ నెల 23కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప మంగళవారం ప్రకటించారు.

సంజయ్ పిటిషన్‌పై తీర్పు వాయిదా

అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ గతంలో సిఐడి చీఫ్‌గా చేసిన ఐపిఎస్ అధికారి ఎన్ సంజయ్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు పూర్తికావడంతో తీర్పును తర్వాత వెలువరిస్తామని జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. సీనియర్ అడ్వకేట్ ఎస్ శ్రీరామ్ వాదిస్తూ.. అగ్నియాప్ తయారీలో అక్రమాలు జరిగాయన్న ఎసిబి అభియోగంలో వాస్తవం లేదన్నారు.

జాతీయ రహదారుల విస్తరణకు భూసేకరణ వేగవంతం

- సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని వివిధ జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ కోసం అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతోపాటు సంబంధిత శాఖల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ, బైపాస్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, అటవీ అనుమతుల మంజూరు వంటి పెండింగ్ అంశాలపై మంగళవారం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ.. జాతీయ రహదారులు, ప్రాధాన్యతా రహదారుల నిర్మాణం, విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసి సంబంధిత నిర్మాణ ఏజెన్సీలకు సకాలంలో అందించేలా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ, అటవీ అనుమతుల మంజూరుపై జిల్లాల వారీ సమీక్షించారు. సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ, అటవీ, ఆర్‌అండ్‌బి, జాతీయ రహదారుల సంస్థ, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్ఎ జయలక్ష్మి, ఆర్‌అండ్‌బి ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, అదనపు పిపిసిఎఫ్ రాహుల్‌పాండే, ఎన్‌హెచ్ఎఐ రీజనల్ అధికారి ఆర్‌కె సింగ్, మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ రీజనల్ అధికారి రాకేష్‌కుమార్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో డైరెక్టర్ భాస్కర్‌కు సిపిడిసిఎల్ బాధ్యతలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఎకెవి భాస్కర్‌కు ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎపిసిపిడిసిఎల్) సిఎమ్‌డిగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఇందుకు సంబంధించిన జిఓ 8ను ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ మంగళవారం విడుదల చేశారు. ఇప్పటి వరకు సిఎమ్‌డిగా ఉన్న పటాన్‌శెట్టి రవిసుభాష్‌ను ఎన్‌టిఆర్ వైద్యసేవ సిఇఒగా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భాస్కర్‌కు సిఎమ్‌డి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది.

సంక్రాంతి ఆదాయం రూ.23.71 కోట్లు

- ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసి చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా సంక్రాంతి ఆదాయం ఈ నెల 20వ తేదీ నాటికి రూ.23.71 కోట్లు దాటిందని ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. సంక్రాంతి పండగ మూడు రోజుల్లోనే ఆర్‌టిసి ఆదాయం రూ.20 కోట్లు దాటిందన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సాధారణ ఛార్జీలతోనే ప్రత్యేక బస్సులను నడపడంతో ప్రయాణికులు విశేషంగా ఆదరించడంతో ఆదాయం రికార్డు స్థాయిలో సాధించామన్నారు. సంక్రాంతి సందర్భంగా 7,200 బస్సులను నడిపేందుకు కార్యాచరణ సిద్ధం చేసినప్పటికీ ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా 9,097 బస్సులను నడిపామన్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా సంస్థ రూ.21.11 కోట్లు ఆదాయాన్ని సముపార్జించిందన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు అంకిత భావం, వారి కృషి ఫలితంగానే ఈ ఘనత ఆర్‌టిసి సాధించగలిగిందన్నారు. ప్రత్యేక సర్వీసుల పట్ల ప్రయాణికులు చూపించిన ఆదరణ ఎపిఎస్‌ఆర్‌టిసి ఎప్పటికీ మరువలేనిదని, రాబోవు రోజుల్లోనూ ఇదే ఆదరణ చూపిస్తారని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు.

అసమానతల్లేని సమాజం సోషలిజంతోనే సాధ్యం

- లెనిన్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలు
- శత వర్ధంతి సభల్లో పలువురు వక్తలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అసమానతలు లేని సమాజం ఒక్క సోషలిజంలోనే సాధ్యమని పలువురు వక్తలు తెలిపారు. పోరాట యోధుడు లెనిన్ స్ఫూర్తితో సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సోషలిస్ట్ రథసారధి లెనిన్ శత వర్ధంతి ముగింపు సందర్భంగా 'పెట్టుబడి-ప్రజాస్వామ్యం' అనే అంశంపై పలు జిల్లాల్లో మంగళవారం సదస్సులు నిర్వహించారు.

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ప్యాడీ అండ్ రైస్ మర్చంట్స్ హాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షతన జరిగిన సెమినార్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ .. ప్రపంచ మానవాళికి మార్గం చూపిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. ప్రజల జీవితాల్లో వన్నె తెచ్చేందుకు ఉద్యమాలే ఊపిరిగా ముందుకు సాగుతూ ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. లెనిన్ ఆశయ సాధనకు నిరంతరం పట్టుదలతో శ్రమించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. సోషలిజమే ప్రపంచ మానవాళికి మార్గమని తెలిపారు. కరోనా సమయంలో సోషలిస్టు దేశాల విశిష్టత ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలకపక్షాలు కార్మికుల ప్రయోజనాల కంటే కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తున్నాయని తెలిపారు. దీంతో, ప్రజలపై భారాలు మరింత పెరుగుతున్నాయన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సీతారాం

తిరుపతి నగరంలోని వేమన విజ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చిన బిజెపి నియంతృత్వంగా ప్రజల హక్కులపై దాడి చేస్తోందని తెలిపారు. పెట్టుబడుదారులకు ఇతోధికంగా రాయితీలు కల్పిస్తూ ప్రజలను అన్ని రకాలుగా దోపిడీ చేస్తోందన్నారు. 2014 వరకు అధమ స్థాయిలో ఉన్న అదాని నేడు ప్రపంచ కుబేరుడు ఎలా అయ్యారని ప్రశ్నించారు. విద్యుత్తులోనూ, పోర్టుల్లోనూ, విమానాశ్రయాల్లోనూ ఆయనకు ప్రభుత్వం తరపున ప్రత్యేక రాయితీలు ఇవ్వడం, బ్యాంకు రుణాలు రద్దు చేయడం వల్ల ఆదాని ఆస్తి నేడు రూ.12 లక్షల కోట్లకు ఎగబాకిందని వివరించారు. కార్మికవర్గం, రైతాంగం ఏకమై పెట్టుబడిదారీ విధానాన్ని ఎదిరించి పోరాడితేనే విముక్తి ఉంటుందని తెలిపారు. నల్లచట్టాలను రద్దు కోసం రైతులు చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. లెనిన్ ఆదర్శంగా బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మించి దోపిడీ వర్గాలపై పోరాటం ద్వారా విజయం సాధించాలని ఆమె పిలుపునిచ్చారు.

గుంటూరులోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజి అధ్యక్షతన జరిగిన సదస్సులో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ.. ప్రపంచంలో పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం అనివార్యమని, నేడు ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకూ సోషలిజమే పరిష్కారమని తెలిపారు. మార్క్స్, ఎంగెల్స్ సిద్ధాంతాన్ని లెనిన్ రష్యాలో సోషలిజం సాధించడం ద్వారా ఆచరణలోకి తెచ్చారన్నారు. ఆ తర్వాత యూరప్ ఖండంలోని అనేక దేశాలు సోషలిస్టు దేశాలుగా ఆవిర్భవించి, ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్నాయని వివరించారు. నేడు చైనా అభివృద్ధిని ప్రపంచం ప్రత్యక్షంగా చూస్తోందన్నారు. పెట్టుబడిదారీ విధానాలతో విసిగిన శ్రీలంక ప్రజలు సోషలిస్టు భావజాలం ఉన్న వారికి అధికారాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. నేటి పెట్టుబడిదారీ సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, పేదరికం వంటి మౌలిక సమస్యలకు సోషలిజమే సరైన ప్రత్యామ్నాయం అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా ఆర్థికంగా అణచివేస్తోందని, హక్కులను కుదిస్తోందని, గవర్నర్లను అడ్డుపెట్టుకొని రాష్ట్రాలపై పెత్తనం చేస్తోందని తెలిపారు.

సహాయం చేసేందుకు వెళ్లి మృత్యువాత

- విద్యుదాఘాతంతో ఇద్దరు గిరిజనులు దుర్మరణం

ప్రజాశక్తి- దగదర్తి (నెల్లూరు జిల్లా)

సహాయం చేసేందుకు వెళ్లిన ఇద్దరు గిరిజనులు విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. ఈ విషాద సంఘటన నెల్లూరు జిల్లా దగదర్తి మండలం తడకలూరులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... తడకలూరుకు చెందిన మనోహర్, మహలక్ష్మమ్మ గేదెలకు పచ్చిగడ్డి కోసం ఆటోలో తలమంచి మేజర్ కాలువపై వెళ్తున్నారు. వారి ఆటో ప్రమాదానికి లోనైంది. ఆటో బోల్తా పడుతున్న సమయంలో వీరిద్దరూ దాని నుంచి బయటకు దూకేయడంతో ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. పొలాల్లో బోల్తా పడిన ఆటోను పైకి తీసుకొచ్చేందుకు స్థానిక గిరిజనుల సాయాన్ని వారు కోరారు. వారికి సాయం చేసేందుకు వెళ్లిన దాసరి పోలయ్య (46), మాణికుల నరసయ్య (21) పొలంలో ఉన్న విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. పోలయ్యకు భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. నరసయ్య అవివాహితుడు. దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్, ట్రాన్స్‌కో ఎఇ దస్తగిరి సంఘటనా చేరుకుని వివరాలు సేకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పిఆర్‌సిపై త్వరలో నిర్ణయం

- మంత్రి గొట్టిపాటి రవి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యుత్ ఉద్యోగుల పిఆర్‌సి వివిధ దశల్లో ఉందని, ఈ అంశంపై త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఓ మంచి నిర్ణయం తీసుకుంటామని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. విజయవాడ వెన్యూ కన్వెన్షన్ హాలులో విద్యుత్ ఉద్యోగుల (ఎపిఎస్ఇబి) 2025 డైరీని ఆయన మంగళవారం ఆవిష్కరించగా, కేలండర్‌ను ఎపి జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖలో ఇంజినీర్లు సంస్థ మనుగడ కోసం రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని, వారి సేవలను కొనియాడారు. ఇతర రాష్ట్రాల్లోని విద్యుత్ సంస్థలతో పోల్చుకుంటే రాష్ట్రంలోని ఎలక్ట్రిసిటీ బోర్డు వ్యాపార సంస్థ కాదని, సర్వీస్ సంస్థ అని అన్నారు. జిల్లాల్లో ఎఇలు, లైన్‌మెన్లు, సిబ్బంది కొరతను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ప్రతి ఏడాది పవర్ సెక్టార్‌లో 6-7 శాతం పెరుగుదల కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో 30 గిగావాట్స్ ఉత్పత్తి చేసేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎపిజెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రితో మాట్లాడి విద్యుత్ ఇంజినీర్ల సంఖ్య పెంచుతామ న్నారు. ఆలిండియా పవర్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఛైర్మన్ శైలేంద్ర దుబే మాట్లాడుతూ.. విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలో ఉంటేనే ప్రజలకు మేలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరి, ట్రాన్స్‌కో గ్రిడ్ డైరెక్టర్ ఎవికె భాస్కర్, జెన్‌కో హెచ్‌ఆర్ డైరెక్టర్ నవీన్ గౌతమ్, ఎపిఎస్ఇబి నాయకులు శామ్యూల్, నాగప్రసాదరావు, రామారావు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'మేరుగ'పై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-అమరావతి

మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై తాడేపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును హైకోర్టు కొట్టేసింది. నాగార్జునపై తాను చేసిన ఆరోపణలన్నీ అసత్యాలని, ఆయన తనపై ఎలాంటి అత్యాచారం చేయలేదని పేర్కొంటూ ఫిర్యాదుదారే స్వయంగా అఫిడవిట్ దాఖలు చేయడంతో ఆయనపై పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగార్జున, మురళీ మోహన్‌రెడ్డి ఉద్యోగం, కాంట్రాక్టు ఇప్పిస్తానంటూ తన నుంచి డబ్బులు తీసుకోవడమే కాకుండా, తనను లైంగికంగా వేధించారంటూ విజయవాడకు చెందిన మహిళ ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా తాడేపల్లి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని నాగార్జున హైకోర్టును ఆశ్రయించారు. ఇదే సమయంలో ఆ మహిళ కూడా హైకోర్టుకు వచ్చి తప్పుగా ఫిర్యాదు చేసినట్లు చెప్పడంతో హైకోర్టు పైవిధంగా తీర్పు చెప్పింది.

మూడేళ్ల తర్వాత కేసు పెట్టడం సరికాదు

రఘురామ కేసులో తులసిబాబు న్యాయవాది వాదనలు

ఎంపిగా ఉండగా కనుమూరి రఘురామ కృష్ణంరాజును వేధించారనే కేసులో కామేపల్లి తులసిబాబు లేరని సీనియర్ న్యాయవాది కెఎస్ మూర్తి వాదించారు. ముసుగులు ధరించిన వ్యక్తులు వచ్చారని రఘురామ ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. వారిలో తులసిబాబు లేరని పేర్కొన్నారు. ఘటన జరిగిన మూడేళ్లకు తులసిబాబు స్నేహితులంటూ ఇద్దరు వ్యక్తులు ఇచ్చిన వాంగ్మూలాన్ని ప్రామాణికంగా తీసుకుని కేసు పెట్టడం చెల్లదన్నారు. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, రఘురామ తరపున వివి లక్ష్మీనారాయణ వాదిస్తూ.. తులసిబాబు కస్టడీ పిటిషన్‌పై కింది కోర్టులో విచారణ జరుగుతున్నందున బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేయాలని కోరారు. ఇందుకు అనుమతించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేశారు.

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సొంత గనులు కేటాయించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అప్పారావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1440వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు పాలకులు కృషి చేయాలని కోరారు. కేంద్రం ఇటీవల ప్రకటించిన ఆర్థిక ప్యాకేజి ప్లాంట్‌కు ఉపశమనం మాత్రమేనని, అదే శాశ్వత పరిష్కారం కాదని తెలిపారు. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, సెయిల్‌లో విలీనం చేయడం ద్వారా కర్మాగారం ప్రగతిపథాన నడుస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం తమ వైఖరులను మార్చుకుని ప్లాంట్ అభివృద్ధికి నిర్ణయాలు తీసుకోవాలని, కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు.

ఆదర్శనేత సుందరయ్య

పుచ్చలపల్లి సుందరయ్య ... తెలుగునాట ప్రభవించిన ఆదర్శనేతల్లో అగ్రగణ్యుడు. జీవిత సర్వస్వాన్ని పీడిత ప్రజా విముక్తికీ, స్వాతంత్ర్యం, సామ్యవాదాలకూ ధారవోసిన త్యాగధనుడు. ప్రజా సంఘాల నిర్మాణంలో, విప్లవ పోరాటాల్లో, చట్టసభల్లో, అధ్యయనంలో, కార్యాచరణలో అన్నిటా తనదైన ప్రత్యేకత చాటుకున్న ఆదర్శమూర్తి. ఎందరో యోధులను తీర్చిదిద్దిన విశ్వవిద్యాలయం వంటి విశిష్టత ఆయనిది. నిష్కళంక జీవితం గడిపిన ఆ మహనీయుడి చరిత్ర సదా స్ఫూర్తిమంతం.

నెల్లూరు జిల్లా అలగానిపాడులో 1913 మే ఒకటో తేదీన జన్మించారు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి. పేరులో కులం తెలిపే పదాన్ని తొలగించుకుని సుందరయ్యగా మార్చుకున్నారు. కలవారింట పుట్టినా నిరాడంబరత్వం, తాను నమ్మిన విషయాలను పట్టుదలగా అనుసరించడం చిన్ననాడే అలవడ్డాయి. ఆరేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయాడు. ప్రాథమిక విద్య సొంతూరులో వీధి బడిలో పూర్తి చేశాడు. తరువాత అక్కయ్య వాళ్ల ఇంటివద్ద ఉంటూ తిరువళ్లూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు,బెంగళూరులో చదివాడు సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనల్లో పాల్గొన్నందుకు తంజావూరులోని బోస్టల్ స్కూలు జైలులో శిక్ష అనుభవించారు. అజ్ఞాత కమ్యూనిస్టు అమీర్ హైదర్ ఖాన్ రహస్య కలయికతో కాంగ్రెస్‌లో పనిచేస్తూనే దక్షిణాదిలో కమ్యూనిస్టు బీజాలు నాటారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సభ్యుడుగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడుగా, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1934 నుంచే ఆంధ్రలోని పలు జిల్లాల్లో తిరుగుతూ కాంగ్రెస్‌లో అతివాదులుగా ఉన్నవారితో, కాంగ్రెస్‌లో పనిచేస్తూ జైలుకు వెళ్లినవారితో, జైళ్లలో విప్లవకారులతో సంబంధాలున్న యువకులతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిస్టు పార్టీని నిర్మించారు.

1934లో విజయవాడలో జరిగిన రహస్య సమావేశంలో సుందరయ్య కార్యదర్శిగా ఏడుగురితో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పడింది. కొద్దికాలంలోనే సుందరయ్యను అరెస్టు చేయడంతో పోలేపెద్ది నరసింహమూర్తిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. 1937 నాటికే కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడుగా ఉంటూ ఆంధ్రలో పార్టీ బాధ్యతలను చూసేవారు సుందరయ్య. 1938 జూన్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ రెండో మహాసభలోనూ సుందరయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడో రాష్ట్ర మహాసభ తరువాత ఆయన అఖిల భారత కేంద్రం నుంచి బాధ్యతలు నిర్వర్తించడం ప్రారంభించారు. తర్వాతి కాలంలో జరిగిన చారిత్రాత్మక తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి సారథ్యం వహించారు. భూమి కోసం, భుక్తి కోసం, బానిసత్వ విముక్తికోసం సాగిన ఆ పోరాటంలో తెలంగాణలో నాలుగు వేల మంది, కోస్తా ఆంధ్రలో 400 మంది అమరులయ్యారు. ప్రజలకు పది లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగింది.

1952 ఎన్నికల్లో మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతంలో కాంగ్రెస్ కన్నా కమ్యూనిస్టు పార్టీ ఒక్క సీటు అదనంగా తెచ్చుకుంది. 1953 ఎన్నికల్లో మద్రాసు శాసనసభ నుంచి సుందరయ్య రాజ్యసభకు ఎన్నికయ్యారు. ప్రభుత్వం గుర్తించిన ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు.

ఒక ప్రజా ప్రతినిధిగా చట్ట సభల ముందుకు వచ్చే ప్రతి సమస్యపైన క్షుణ్ణంగా అధ్యయనం చేసి చర్చలన్నింటిలోనూ ఆయన పాల్గొనేవారు. రాజ్యసభలో రెండేళ్లే పనిచేసినా ఆయన ప్రసంగాలు మాత్రం చిరస్మరణీయంగా నిలిచాయి. ఒకసారి న్యాయశాస్త్రానికి సంబంధించిన క్లిష్టమైన క్లాజులతో నిండి ఉండే 'క్రిమినల్ లా' సవరణ బిల్లుపై ప్రసంగించి న్యాయశాస్త్ర కోవిదులను ఆశ్చర్యచకితులను చేశారు. ఆయన అధ్యయనశీలత అలాంటిది. 'కేంద్ర బడ్జెట్లు', 'ఆహార సంక్షోభం', కార్మికోద్యమాలు–నాయకులపైన ఉక్కుపాదం మోపే 'ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం', 'భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు', 'ఆంధ్రరాష్ట్ర నిర్మాణం', 'భారత ప్రభుత్వ విదేశాంగ విధానం' వంటి వాటిపై పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాలు చారిత్రాత్మకంగా నిలిచాయి. తరువాత ఆయన గన్నవరం నుంచి రెండుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఓ మారు ప్రతిపక్ష నాయకుడుగా పనిచేశారు. ఉద్యమ అవసరాలను బట్టి ఆయన అనేక పుస్తకాలూ రాశారు. నదీ జలాలకు సంబంధించి రాసిన 'ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటి పథకం' పుస్తకం ఈనాటికీ జల వనరులకు సంబంధించిన అధ్యయనశీలురకు ఒక కరదీపిక. తెలంగాణా ఫ్యూడల్ భూస్వాముల దొరతనాన్ని అంతం చేసిన రైతాంగ సాయుధ పోరాటానికి దారితీసిన పీడనా పద్ధతులపైనా, ప్రజాతంత్ర వ్యవస్థ సాధన కోసమూ ఆశయసిద్ధిగలవారు ఏ విధంగా పోరాడగలరో కళ్లకు కట్టినట్లు 'వీర తెలంగాణ విప్లవ పోరాటం – గుణపాఠాలు' అనే మహోజ్వల గ్రంథాన్ని రాశారు. ఆయన రాసిన 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' పుస్తకం తెలుగు ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పథ నిర్దేశం చేసింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రశంసించిన పుస్తకమది. భూ సమస్యపై అవగాహనకు క్షేత్రస్థాయిలో అధ్యయనమూ, సర్వే జరిపి రాసిన 'గ్రామీణ పేదలు – భూ పంపకం' పుస్తకం ఆంధ్రప్రదేశ్‌లో భూ సంబంధాలు ఏ రీతిగా ఉన్నదీ విదితం చేస్తుంది. రాజకీయాలే కాదు; సాహిత్య సాంస్కృతిక రంగాలపైనా ఆయనకు స్పష్టమైన భావాలు ఉండేవి.

కమ్యూనిస్టు పార్టీలో రివిజనిజం తలెత్తడంతో పార్టీలో చీలిక అనివార్యమైంది. జాతీయ కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్ చేసిన 32 మంది సభ్యులు తెనాలిలో కన్వెన్షన్ జరిపారు. 1964 నవంబరు 7న కలకత్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) – సిపిఐ(ఎం) ఆవిర్భవించింది. సుందరయ్య అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1967లో నక్సలిజం రూపంలో పార్టీలో తలెత్తిన విచ్ఛిన్నత నుంచి పార్టీని కాపాడారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తరువాత ఆయన ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ నిర్మాణంలో పాల్గొన్నారు. 1978లో గన్నవరం నుంచి మూడోసారి శాసనస భ్యుడుగా ఎన్నిక య్యారు. సిపిఐ(ఎం) రాష్ట్ర సారథ్యం స్వీకరించి కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్రంలో ఉవ్వెత్తున ప్రజా ఉద్యమాలను నిర్మించారు. కృష్ణానదిలో అఖిలపక్ష బహిరంగసభ నిర్వహించి రాష్ట్రంలో పెద్ద ప్రజా కదలిక తెచ్చారు. 1982లో సిపిఐ(ఎం) 11వ జాతీయ మహాసభ, కృష్ణానదిలో పది లక్షల మందితో జరిగిన బహిరంగ సభ రాష్ట్రంలో పార్టీ నిర్మాణానికి, ప్రజా పోరాటాలకు పెద్ద ఊపు తెచ్చింది. సుందరయ్య 1985 మే 19న కన్నుమూశారు. ఆ మహనీయుడి పార్థివ దేహాన్ని లక్షలాది ప్రజల అశ్రుతర్పణాల మధ్య కృష్ణానదీమతల్లి తన గర్భంలో దాచుకుంది.



సెమినార్‌లో మాట్లాడుతున్న ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్

సంక్షోభంలో రవాణా రంగం

ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్

ప్రజాశక్తి– నెల్లూరు

ప్రజా జీవితంలో రవాణా రంగం కీలక భూమిక పోషిస్తోందని, ఎంతోమంది కార్మికులకు ఉపాధి కల్పిస్తోందని, ఈ రంగాన్ని సంక్షోభంలో నెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ అన్నారు. వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో నెల్లూరు నగరంలో నిర్వహించ బోతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని మంగళ వారం నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో రవాణా రంగానికి చెందిన కార్మికులకు 'రవాణా రంగంలో వస్తున్న మార్పులు–కార్మికులపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచేశాయన్నారు. రకరకాల పన్నుల పేరుతో అధిక మొత్తంలో నగదు వసూళ్లు చేస్తూ రవాణా రంగం కార్మికులపై ఆర్థిక భారాలు మోపుతున్నాయని వివరించారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక నిర్ణాయాల వల్ల ఆర్‌టిసి నాశనమైందన్నారు. రవాణా రంగాన్ని ఓలా, ఓబే వంటి కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే నంద్యాల జిల్లాలో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఈ పనులు ప్రారంభించి ఫెయిలైందని గుర్తు చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించు కుంటున్నామని రవాణా శాఖ మంత్రి ప్రకటించారని, అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల రెండున రవాణా శాఖ కార్యాలయం పనులన్నింటినీ ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తూ నిర్ణయించుకున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో 47 సంవత్సరాల తర్వాత సిపిఎం రాష్ట్ర మహాసభ నిర్వహించుకొనే అవకాశం రావడం సంతోషకరమన్నారు. ఈ మహాసభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్మిక కుటుంబం కృషి చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్ మాట్లాడుతూ సమస్యల వలంలో చిక్కుకున్న రవాణా రంగాన్ని పరిరక్షించుకొనేందుకు ఎటువంటి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించాలో ఈ మహాసభలో ప్రతినిధి వర్గం చర్చించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ సెమినార్‌కు జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు ఎంవి రాజ అధ్యక్షత వహించారు.

నేషనల్ సీడ్స్ ఆఫీసు ముందు వేరుశనగ రైతుల ధర్నా

- సిబ్బందిని బయటకు పంపి కార్యాలయానికి తాళం

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

నేషనల్ సీడ్స్ మేనేజర్ తీరుపై వేరుశనగ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము పండించిన వేరుశనగ పంటను అగ్రిమెంట్ ప్రకారం పంటను తీసుకున్న అధికారులు రెండు నెలల తరువాత వెనక్కు తీసుకెళ్లాలని మేనేజర్ మోహన్‌రావు హుకుం చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం నంద్యాల నేషనల్ సీడ్స్ ఆఫీసు వద్ద గోస్పాడు మండలం ఎం కృష్ణాపురానికి చెందిన వేరుశనగ రైతులు ధర్నా చేశారు. నూనెపల్లి వద్ద ఉన్న నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ఆఫీస్‌లో ఉన్న సిబ్బందిని బయటకు పంపి ఆఫీస్‌కు తాళాలు వేసి మేనేజర్ చర్యలను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఖరీఫ్‌లో రైతులు నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ నుండి లేపాక్షి 1812 రకం వేరుశనగ విత్తనాలు క్వింటాలు రూ.18 వేలు చెల్లించి తీసుకున్నారు. ఎం కృష్ణాపురానికి చెందిన దాదాపు వంద మంది రైతులు 450 నుండి 500 ఎకరాల్లో వేరు శనగ సాగు చేశారు. ఆ వేరుశనగ పంటను విత్తనం కోసం నేషనల్ సీడ్స్ అధికారులు కొన్నారు. ఈ క్రమంలోనే అధికారుల సూచనలు మేరకు పంటను తెచ్చి నేషనల్ సీడ్స్ గొడౌన్‌లో నిల్వ ఉంచారు. రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా రెండు నెలల తరువాత అక్కడ మేనేజరు మోహన్‌రావు ఆ వేరుశనగ విత్తనానికి పనికిరావని ప్రకటించారు. ఎటువంటి ప్రాసెసింగ్ చేయకుండా విత్తనానికి పనికిరావని మేనేజర్ ఎలా ప్రకటిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రాసెసింగ్ చేసిన తర్వాత పనికి రాకుంటే వెనక్కి తీసుకెళ్తామని చెబుతున్నా నేషనల్ సీడ్స్ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పలువురు రైతులు మీడియాతో మాట్లాడుతూ రెండు నెలలు నేషనల్‌సీడ్స్ కార్యాలయంలో నిల్వ ఉంచిన తరువాత పంటను వెనక్కు తీసుకువెళ్లమంటే ఎలా అని ప్రశ్నించారు. ముందుగా ప్రాసెసింగ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు తమ పంటకు సంబందించిన అడ్వాన్స్‌లు ఇవ్వాలని కోరారు. అధికారులు ఇలా వ్యవహరించడం వల్ల ఎకరాకు రూ.30 వేల నుండి రూ.40 వేలు చొప్పున తమకు రూ.5 కోట్ల వరకు నష్టం జరుగనుందని రైతులు వాపోతున్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు.



కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలుపుతున్న వేరుశనగ రైతులు

మై 'విప్రో'వర్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు

- మరో ఎనిమిది తెరుస్తాం
- ఆ సంస్థ హెడ్ అనూజ్ ధీర్

ప్రజాశక్తి – హైదరాబాద్

ప్రముఖ లైటింగ్ ఉత్పత్తుల కంపెనీ విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ తన తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో వినూత్న లైటింగ్ ఉత్పత్తులు సహా సిట్టింగ్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ నూతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను మంగళవారం ఆ కంపెనీ కమర్షియల్ అండ్ ఇన్స్టిట్యూషనల్ బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశంలోని ప్రధాన నగరాల్లో 6–8 ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను తెరువనున్నామని చెప్పారు. ఈ రంగం మార్కెట్ విలువ రూ.9,000 కోట్లుగా ఉంటుందని.. ఇందులో తమ సంస్థ11 శాతం వాటాతో రూ.1,000 కోట్ల రెవెన్యూ కలిగి ఉందన్నారు. తమ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 12–15 శాతం వరకు ఉంటుందన్నారు. ఇక్కడి దాదాపు ప్రతీ ఫార్మా కంపెనీ తమ లైటింగ్ ఉత్పత్తులను ఉపయోగి స్తోందన్నారు. ఆరేళ్ల క్రితం అవుట్‌డోర్ లైటింగ్ సెగ్మెంట్‌లోకి వచ్చామని.. తమ అమ్మకాల్లో 15 శాతం వరకు ఈ విభాగం వాటా కలిగి ఉందని.. దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు.

కరూర్ వైశ్యా బ్యాంక్‌కు రూ.496 కోట్ల లాభాలు

చెన్నయ్ : ప్రయివేటు రంగంలోని కరూర్ వైశ్యా బ్యాంక్ (కెవిబి) 2024–25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 20.39 శాతం వృద్ధితో రూ.496 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.412 కోట్ల లాభాలు నమోదు చేసింది. తాము మరో త్రైమాసికంలోనూ మెరుగైన, బలమైన ప్రగతిని కనబర్చామని కెవిబి ఎండి, సిఇఒ రమేష్ బాబు బి తెలిపారు. వృద్ధి, లాభాలు, ఆస్తుల నాణ్యత పరంగం మరింత మెరుగు అయ్యామని పేర్కొన్నారు. 2024 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల కాలంలో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.8,482.33 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.7,049.21 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి తమ మొత్తం వ్యాపారం రూ.1.81 లక్షల కోట్లను అధిగమించిందనపి రమేష్ బాబు పేర్కొన్నారు. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 75 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.83 శాతానికి పరిమితమయినట్లు ఆ బ్యాంక్ తెలిపింది.

బిఎండబ్ల్యు కొత్త ఆర్1300 జిఎస్ అడ్వెంచర్

న్యూఢిల్లీ : లగ్జరీ బైకుల తయారీ కంపెనీ బిఎండబ్ల్యు మోటోరాడ్ కొత్తగా బిఎండబ్ల్యు ఆర్ 1300 జిఎస్ అడ్వెంచర్ ను విడుదల చేసినట్లు ప్రకటించింది. దీని ఎక్స్‌షోరూం ప్రారంభ ధరను రూ.20,95,000గా నిర్ణయించినట్లు పేర్కొంది. జూన్ 2025 నుంచి డెలివరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది.

హెచ్‌ఐవి బాధిత బాలికపై లైంగిక దాడి

- గర్భం దాల్చడంతో అబార్షన్
- నిందితుడిపై పోక్సో కేసు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్ (అన్నమయ్య జిల్లా)

హెచ్‌ఐవి బాధితురాలిగా ఉన్న 16 ఏళ్ల బాలికపై లైంగిక దాడి చేసిన సంఘటన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఆలస్యంగా వెలుగుచూసింది. బాలిక బంధువులు, వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయచోటి మండలం పెమ్మాడపల్లి గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలికకు తల్లిదండ్రుల ద్వారా హెచ్‌ఐవి సోకింది. కొన్నాళ్ల కిందట తల్లిదండ్రులు మృతి చెందారు. ఆమె ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఆమె నెలనెలా హెచ్‌ఐవి నివారణ మందుల కోసం రాయచోటి ప్రభుత్వాస్పత్రికి వస్తూపోతుండేది. సుండుపల్లి మండలం జంగంపల్లికి చెందిన టి.విజయ్ కుమార్ రాయచోటి ఆ ఆస్పత్రి ల్యాబ్ టెక్నీషియన్‌గా ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో విజయ్ కుమార్ బాలికకు మాయమాటలు చెప్పి లోబర్చుకొని ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో బాలిక గర్భం దాల్చడంతో ఆమెకు కౌన్సెలింగ్ ఇస్తున్న కౌన్సిలర్ విషయాన్ని బంధువులకు తెలిపారు. వారు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఆమెను చేర్పించారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడు విజయ్ కుమార్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజాభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం

- ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

ప్రజాశక్తి – చిత్తూరు అర్బన్

సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమిషన్ మంగళవారం చిత్తూరు జిల్లాలో పర్యటించింది. విశ్రాంత ఐఎఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్.. కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయా షెడ్యూల్ కులాల ప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగ సంఘాలు, కుల సంఘాల నాయకుల నుంచి వినతిపత్రాలను స్వీకరించింది. 405 విజ్ఞాపనలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ ఎస్‌సి ఉప కులాల వర్గీకరణపై రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పర్యటించి వినతులు స్వీకరించినట్లు తెలిపారు. ఎస్‌సి ఉప కులాల వారీగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై కచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని అధికారులకు సూచించారు. ఉప కులాల వర్గీకరణపై అందరి అభిప్రాయాలను క్రోడీకరించి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు.

ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు స్వాగతం పలుకుతున్న చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ఉర్దూను తెలుగు పాఠశాలల్లో కలపొద్దు

- ఉర్దూ టీచర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాలల పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్రంలోని ఉర్దూ పాఠశాలలు, సెక్షన్ తరగతులను ఎట్టిపరిస్థితుల్లోనూ సమీపంలోని తెలుగు, ఆంగ్ల మాధ్యమ పాఠశాలల్లో కలపొద్దని ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇక్బాల్, సయ్యద్ ముస్తాఖ్.. పాఠశాల విద్య కమిషనర్‌ను కలిసి మంగళవారం విజ్ఞప్తి చేశారు. నెల్లూరు, బాపట్ల, అనంతపురంతోపాటు కొన్ని జిల్లాల్లో మండల విద్యాశాఖ అధికారులు మోడల్ స్కూల్స్ ఫార్మేషన్‌లో భాగంగా తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలలతోపాటు ఉర్దూ పాఠశాలలను కూడా మెర్జ్ చేస్తున్నారని తెలిపారు.

జిల్లా, రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకురాకుండానే విలీనం చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఉర్దూ పాఠశాలలను ఇతర మాధ్యమం పాఠశాలల్లో కలపకుండా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. 45 మంది విద్యార్థులున్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను మోడల్ ఉర్దూ పాఠశాలలుగా స్థాపించాలన్నారు.



రైతులకు పంపిణీ చేస్తున్న బాలకృష్ణ

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

- హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి – లేపాక్షి (శ్రీసత్యసాయి జిల్లా)

రైతు శ్రేయస్సే ధ్యేయంగా టిడిపి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలోని లేపాక్షి విద్యుత్ కార్యాలయంలో అర్హులైన 18 మంది రైతులకు 25 కిలోవాట్ల వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుటుందని తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేంద్ర, ఇఇ భూపతి, డిఇఇ జోష్న, ఎఇ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు

బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌పై చైతన్యం

- హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో క్యాంపెయిన్

న్యూఢిల్లీ : బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించేందుకు రహదారి భద్రతా చైతన్య ప్రచారాన్ని చేపట్టినట్లు హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో తెలిపింది. సురక్షితం కాని డ్రైవింగ్ పద్ధతులతో ఎదురయ్యే ప్రమాదాల గురించి అవగాహన పెంచడం, తప్పుడు మార్గాల్లో వెళ్లవద్దని చెబుతూ క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు పేర్కొంది. 2022లో దేశంలో 4.60 లక్షల రోడ్డు ప్రమాదాల్లో 4.40 లక్షల మంది ప్రమాదానికి గురైయ్యారని పేర్కొంది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నుంచి కొత్త రూపే క్రెడిట్ కార్డు

ముంబయి : ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ తాజాగా గ్లోబల్ కార్డ్ నెట్‌వర్క్ రూపే భాగస్వామ్యంతో కొత్తగా "ఫస్ట్ ఎర్న్' పేరుతో యుపిఐ ఆధారిత రూపే క్రెడిట్ కార్డును ఆవిష్కరించినట్లు తెలిపింది. దీంతో చేసే యుపిఐ చెల్లింపులపై ఒక్క శాతం వరకు క్యాష్‌బ్యాక్‌ను అందించనున్నట్లు పేర్కొంది. ఈ ఫిక్సడ్ డిపాజిట్ ఆధారిత కార్డును ఆన్‌లైన్‌లో పొందవచ్చని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఫాస్టాగ్, లాయల్టీ హెడ్ శిరీష్ భండారీ పేర్కొన్నారు. తక్షణమే వర్చ్యువల్‌గా దీన్ని జారీ చేయనున్నట్లు తెలిపారు.

గంజాయి ముఠా అరెస్ట్

ప్రజాశక్తి – తెనాలి (గుంటూరు జిల్లా)

గంజాయి తాగుతున్న ఐదుగురు వ్యక్తులను తెనాలి త్రీ టౌన్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారినుంచి 1,100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించారు. పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ రమేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం... సుల్తానాబాద్ సెయింట్ ఆన్స్ స్కూల్ వెనుక ముళ్ల పొదల్లో గంజాయి తాగుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఘటనాస్థలంలో తెనాలి సుల్తానాబాద్‌కు చెందిన వేముల సాయి మణికంఠ, తమ్మిశెట్టి మధన్ కుమార్, యడ్లలింగయ్య కాలనీకి చెందిన ముత్యాల విజయ్, మూర్తి శివకుమార్, సుందరయ్య కాలనీకి చెందిన ధనావత్ పార్థు పట్టుబడ్డారు. వారి నుంచి సుమారు రూ.22 వేలు విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సుల్తానాబాద్‌కు చెందిన కుంచాల హనుమంతురావు, ప్రేమ్ పరారయ్యారు. అరకు కేంద్రంగా గంజాయి కొనుగోలు చేసి చిన్న చిన్న పొట్లాలుగా వారు యువతకు విక్రయిస్తున్నారు. నిషేధిత మాదక ద్రవ్యాలు కలిగి ఉండడంతో ఎన్‌డిపిఎస్ యాక్టు 1985 కింద నిందితుల ను అరెస్టు చేశామని, అసాంఘిక కార్యకలా పాలపై సమాచారమిచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, గంజాయి సమాచారంపై 100, 112 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సిఐ కోరారు.

సిఇఒల్లో 6 శాతమే మహిళలు

- 200 కంపెనీల్లో కేవలం 12 మందే
- భారత సంతతిలో సత్యా నాదెళ్ల టాప్
- హెచ్‌ఎస్‌బిసి హురున్ లిస్ట్ వెల్లడి

న్యూఢిల్లీ : భారత సంతతికి చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)ల్లో కేవలం ఆరు శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు. హెచ్‌ఎస్‌బిసి హురున్ గ్లోబల్ ఇండియన్ లిస్ట్ 2024ను మంగళవారం విడుదల చేసింది. ఆ వివరాలు.. ప్రపంచవ్యాప్తంగా భారత సంతతికి చెందిన సిఇఒల్లో మహిళల ప్రాతినిధ్యం అత్యంత తక్కువగా ఉంది. ఈ లిస్టులో 200 కంపెనీలను ఎంపిక చేయగా.. 226 మంది సిఇఒలు ఉన్నారు. ఇందులో కేవలం 12 మంది మాత్రమే అంటే ఆరు శాతానికి సమానంగా మాత్రమే మహిళలకు అవకాశాలు దక్కాయి. 400 మందిని సర్వే చేసి ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. ఇందులో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన భారతీయ సంతతికి చెందిన వ్యక్తులను గుర్తించింది. కంపెనీ విలువను బట్టి ర్యాంకింగ్‌లను ఇచ్చింది. ఇందులో ఎక్కువ మంది అమెరికన్ కంపెనీల్లోనే పని చేయడం విశేషం. అమెరికాలో 80 శాతం, బ్రిటన్‌లో 5 శాతం, యుఎఇలో 4 శాతం చొప్పున మంది స్థిరపడ్డారు. ఆయా కంపెనీల మొత్తం విలువ 10 లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని నివేదిక అంచనా. జాబితాలో సాఫ్ట్‌వేర్, ఫైనాన్స్, ఎఐ సహా వివిధ పరిశ్రమలకు చెందిన వ్యక్తులు ఉన్నారు. 87 మంది సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీలకు చెందినవారు ఉండగా.. ఆ తర్వాత ఫైనాన్స్, హెల్త్‌కేర్ రంగాల వారు ఉన్నారు.

టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సత్య నాదెళ్ల అగ్రస్థానంలో నిలువగా.. ఆ తర్వాత స్థానాల్లో ఆల్ఫాబెట్ సుందర్ పిచాయ్, యూట్యూబ్ సిఇఒ నీల్ మోహన్‌లు ఉన్నారు. ఫ్రెంచ్ లగ్జరీ ఫ్యాషన్ ఉత్పత్తుల కంపెనీ ఛానల్ సిఇఒ లీనా నాయర్ భారత సంతతికి చెందిన అత్యంత ప్రభావవంతమైన మహిళగా గుర్తింపు పొందారు. బ్రిటిష్ ఇండియన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ లీనా నాయర్ జనవరి 2022 నుండి ఛానల్‌కు నేతృత్వం వహిస్తున్నారు. నాయర్ హయాంలో ఫ్రెంచ్ లగ్జరీ హౌస్ ఆదాయం సంవత్సరానికి 16 శాతం పెరిగి 2023లో 19.7 బిలియన్లకు చేరుకుంది. ఇంతక్రితం ఆమె యూనిలీవర్‌లో 30 ఏళ్లు పని చేసింది. ఈ జాబితాలో అతి పిన్న వయస్కురాలుగా కమ్యూన్ సహ వ్యవస్థాపకుడు, సిఇఒ అయినా తనయ్ టాండన్ నిలిచారు. ఆమె కేవలం 27 సంవత్సరాల వయసులోనే ఈ జాబితాలో చోటు సంపాదించుకుంది. కమ్యూన్ యుఎస్ కస్టమర్లకు హెల్త్‌కేర్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను అందిస్తుంది. జాబితాలోని టాప్ 10 వ్యక్తులు మొత్తం జాబితాలోని వారి విలువలో 73 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం.

సంపాదకీయం

కార్పొరేట్ల కేరింత

సామ్రాజ్యవాదం, దుందుడుకువాదం కలబోసిన డోనాల్డ్ ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆయన ప్రసంగం, తీసుకున్న నిర్ణయాలు, సభకు హాజరైన వందిమాగధుల, కార్పొరేట్ శక్తుల ఆహా ఓహోలు అన్నీ... ఊహించినవే. పచ్చి మితవాదిగా, కళంకితుడిగా, తెంపరిగా ఇంటాబయటా విమర్శలు మూటగట్టుకున్న ఆయన మళ్లీ ఎన్నికై, అధ్యక్ష పగ్గాలు చేపట్టడం పట్ల ఆ దేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా భయాందోళనలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. హెచ్ 1బి వీసాలు, అమెరికాలో పుట్టిన వారికిచ్చే పౌరసత్వం, వలసలపై ఉక్కుపాదం మోపే ఆయన విధానం... తగిన అనుమతులు లేకుండా అక్కడ నివసిస్తున్న ప్రవాసులకు, అగ్రరాజ్యాన్ని ఆరాధిస్తున్న భారతీయులు సహా చాలా దేశాల్లోని యువతకు అశనిపాతమే!

2016 ఎన్నికల్లో 45వ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన ట్రంప్ ఎన్నో వివాదాస్పద నిర్ణయాలు, వ్యవహారాలకు చిరునామా. కోవిడ్ సమయంలో అత్యంత బాధ్యతారహిత నిర్వాకం వల్ల 12 లక్షల మంది అమెరికన్లు మరణించారు. తన వైఫల్యాల నుంచి తప్పుకోవాలన్న ట్రంప్ ఒత్తిడికి లొంగకపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలిగారు. బైడెన్ ఆ నిర్ణయాన్ని తిరగదోడి, అంతకుముందు మాదిరే నిధులిచ్చారు. ఇప్పుడు మళ్లీ ట్రంప్ రాకతో కథ మొదటికొచ్చింది. గత ప్రభుత్వం తీసుకున్న 78 నిర్ణయాల రద్దులో ఇది ఒకటి. 2016లో వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందం నుంచి అప్పట్లో ట్రంప్ వైదొలగడం.. ఆ తరువాత బైడెన్ మళ్లీ చేర్చడం.. ఇప్పుడు మరోసారి వైదొలగడం జరిగిపోయాయి. అత్యధిక కాలుష్యానికి కారణమైన దేశాల్లో ఒకటైన అమెరికా... ఆ కాలుష్యం, భూతలం వేడెక్కకుండా చూసే బాధ్యత నుంచి వైదొలగడం అత్యంత దుర్మార్గం.

ఇటువంటి నిర్వాకంతో 2020 ఎన్నికల్లో పరాజయం పాలైనా... శ్వేతసౌధాన్ని బలవంతంగానైనా స్వాధీనం చేసుకునేందుకు తన అనుచరులను ప్రేరేపించి, అల్లకల్లోలానికి కారణమయ్యారు. ఈ ఘటనకు బాధ్యులైన 1500 మందిపై కేసులు ఉపసంహరించడంతోపాటు, 14 మంది పచ్చి మితవాదులకు శిక్షలు తగ్గించారు. జో బైడెన్ అధ్వాన పాలన, ఉక్రెయిన్ - రష్యా ఘర్షణ, ఇజ్రాయిల్ ఎడతెరిపిలేకుండా సాగించిన రక్తపాతం, ఆకాశాన్నంటిన ద్రవ్యోల్బణం...తదితర అంశాలను ట్రంప్ ఆయాచితంగా అందిపుచ్చుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడు ఎలాన్ మస్క్ అండతో అధికారం అందుకోగలిగిన కుబేరుడైన ట్రంప్... అలాంటి ట్రిలియనీర్ల, బిలియనీర్ల ప్రయోజనాల కోసం... విశ్వంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థను నడపబోతున్నారు... ట్రంప్ 'స్వర్ణయుగం' ప్రారంభమైందన్నది వారి కోసమే! 'రారాజు' తిరిగి వచ్చాడంటూ ఎలాన్ మస్క్ సహా ట్రిలియనీర్ల ప్రశంసలు, హర్షధ్వానాలు... కార్పొరేట్ శక్తుల మరింత విజృంభణకు సూచిక. ట్రంప్, ఆయన మంత్రివర్గం సంపద 400 బిలియన్ డాలర్లు. అంటే 172 దేశాల జిడిపితో సమానం. ప్రపంచమంతా హరిత ఇంధనం కోసం చూస్తుంటే ఆర్కిటిక్ ప్రాంతంలో కోటీ 60 లక్షల ఎకరాల్లో చమురు తవ్వకాలపై నిషేధాన్ని ఎత్తేశాడు. దిగుమతులపై ఆంక్షలు పెడతానన్నాడు. ఇదే జరిగితే చైనాతోపాటు భారత్‌కూ ముప్పే. హెచ్1 బి వీసాలపైనా ఆంక్షలు విధించవచ్చన్న సంకేతాలున్నాయి. ట్రంప్ ఎన్నిక కాగానే డాలర్ బలపడుతుండగా మన రూపాయి పాతాళానికి దిగజారుతోంది. ఈ పరిస్థితుల్లో మన దేశానికి ఒనగూడే ప్రయోజనాలు, నష్టాలపై విస్తృతంగా సాగుతున్న చర్చకు ట్రంప్ 2.0లో అనుసరించబోయే విధానాలే సమాధానం చెప్పాల్సుంది. ఉక్రెయిన్ పోరును ఒక్కరోజులో ఆపుతానని చెప్పిన ట్రంప్ ఇప్పుడు ఒక్కరోజులోనే మాట మార్చి...అంతా పుతినే చేస్తున్నాడని వ్యాఖ్యానిస్తున్నాడు. ఎప్పుడేం మాట్లాడతాడో, ఏం చేస్తాడో తెలీదన్న ముద్రకు తాజా వ్యాఖ్యలు మరో ఉదాహరణే! పూర్తిగా కార్పొరేట్ చేతుల్లో వున్న అగ్రరాజ్య పాలన అమెరికాతోపాటు ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గంపై, పేదలపై దాడిని మరింత ప్రేరేపించేదే. కొద్దిమంది చేతుల్లో ఉన్న అంతులేని సంపద కారణంగా ప్రపంచంలోని సామాన్య ప్రజలు నలిగిపోతున్నారన్న ఆక్స్‌ఫామ్ వ్యాఖ్యలు ఈ సత్యాన్నే బలపరుస్తున్నాయి. అమెరికా ధన దాహాన్ని, ఆయుధ పెత్తనాన్ని ప్రపంచ ప్రజలు ప్రతిఘటించాల్సిందే. అలా మాత్రమే దానికి, తెంపరి ట్రంప్ పాలనకు ముకుతాడు పడుతుంది.

మహనీయుల మాట



సమాజ పరివర్తనకు, దారిద్ర్య నిర్మూలనకు, ఆకలిని అంతం చేయడానికి ఒక విప్లవాత్మక సాధనం విద్య. మనిషి వ్యక్తిత్వ వికాసం, వ్యక్తి సామర్థ్యాలను పెంచే సాధనం విద్య.

- పాలో ఫ్రీరీ, బ్రెజిల్ విద్యావేత్త.

సామ్రాజ్యవాదం - వాణిజ్య వైరం

తాను ఏమనుకుంటే అది చేయగలనని అమెరికన్ సామ్రాజ్యవాదం భావిస్తోంది. తాను ఏం చేస్తే అదే చట్టం అన్నట్టు ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సూత్రాలనే తాను ఉల్లంఘించినా, తక్కిన దేశాలు ఏ సూత్రాలను పాటించాలో నిర్దేశించే తాను అవే సూత్రాలను ఉల్లంఘించినా అమెరికా లెక్క చేయదు. ఐతే, ఈ ఏకపక్ష ధోరణి ఇప్పుడు తీవ్ర సవాలును ఎదుర్కొంటోంది. ఇంకా చెప్పాలంటే కుక్క కాటుకి చెప్పు దెబ్బ అన్న పరిస్థితిని అమెరికా చవిచూస్తోంది.

ప్రభాత్ పట్నాయక్

అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా ఇతర దేశాలపై విధించే ఆంక్షలకు ఐరాస నుండి ఎటువంటి ఆమోద ముద్రా లేదు. తమ చెప్పుచేతల్లో మెలగడానికి నిరాకరించే సాహసానికి ఒడిగట్టినందుకు ప్రపంచంలో మూడో వంతు దేశాల మీద ఇప్పటివరకూ ఏదో ఒక విధమైన ఆంక్షలను విధించినట్టు ఒక అంచనా. పశ్చిమ దేశాలలోని ఆర్థిక సంస్థలలో ఆ యా దేశాలు పెట్టిన పెట్టుబడులను స్తంభింపజేయడం ఆ ఆంక్షలలోని ఒక భాగం. ఇరాన్, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాల విషయంలో ఇదే జరుగుతోంది. ఇటీవల రష్యా కూడా వాటితో పాటు ఈ తరహా ఆంక్షలకు గురైంది. ఈ విధంగా సంపదను స్తంభింపజేయడం పెట్టుబడిదారీ సూత్రాలకే విరుద్ధం. అది కేవలం అంతర్జాతీయ దారి దోపిడీ మాత్రమే. కాని సామ్రాజ్యవాద దేశాలకు ఇటువంటి చర్యలు చేపట్టడంలో ఎటువంటి ఊగిసలాటలూ ఉండవు. పుండు మీద కారం జల్లినట్టు, ఇటీవల ఉక్రెయిన్ యుద్ధం సందర్భంగా స్తంభింపజేసిన రష్యన్ పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీని ఆ రష్యా మీద ఉక్రెయిన్ సాగిస్తున్న యుద్ధానికే ఆర్థిక తోడ్పాటుగా అమెరికా అందించింది.

ఇంకోవైపు నయా ఉదారవాద విధానాలను మూడవ ప్రపంచ దేశాల మీద అదే పనిగా రుద్దుతున్నారు. అదంతా ఆ దేశాల మంచికేనని మోసపుచ్చే విధంగా చెప్తున్నారు. అంతర్జాతీయ వ్యాపారం మీద ఎటువంటి షరతులూ, ఆంక్షలూ విధించకూడదన్నది ఆ విధానాలలో ఒక భాగం.

కాని, అమెరికా తన వంతుకు వచ్చేసరికి మాత్రం అందుకు భిన్నంగా ఆంక్షలు విధించడానికి పూనుకుంది. తమ దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి, వాణిజ్య లోటును తగ్గించుకోడానికి ఈ విధంగా చేస్తోంది. ఇతర దేశాలు మాత్రం ఆ విధంగా చేయడానికి వీలు లేదని కన్నెర్ర చేస్తుంది. అమెరికా అనుసరించే ఈ రక్షణాత్మక విధానం ప్రధానంగా చైనాను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు ఆ చర్యలను మరింత కఠినంగా అమలు చేయబోతున్నట్టు ట్రంప్ ప్రకటించాడు. చైనా నుండి వచ్చే దిగుమతులపై ఇప్పుడున్న సుంకాలకు తోడు అదనంగా మరో 10 శాతం సుంకాన్ని విధించనున్నట్టు ప్రతిపాదించాడు. చైనా నుండి అవాంఛనీయమైన ఔషధాలు దిగుమతి అవుతున్నాయని, అటువంటి సరుకులు రాకుండా చర్యలు తీసుకుంటామని చైనా నాయకులు హామీ ఇచ్చినా దానిని నిలుపుకోలేకపోయారని, అందుకే అదనపు సుంకాన్ని విధిస్తున్నామని ట్రంప్ తన చర్యను సమర్థించుకుంటున్నాడు.

తాను ఏమనుకుంటే అది చేయగలనని అమెరికన్ సామ్రాజ్యవాదం భావిస్తోంది. తాను ఏం చేస్తే అదే చట్టం అన్నట్టు ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సూత్రాలనే తాను ఉల్లంఘించినా, తక్కిన దేశాలు ఏ సూత్రాలను పాటించాలో నిర్దేశించే తాను అవే సూత్రాలను ఉల్లంఘించినా అమెరికా లెక్క చేయదు. ఐతే, ఈ ఏకపక్ష ధోరణి ఇప్పుడు తీవ్ర సవాలును ఎదుర్కొంటోంది. ఇంకా చెప్పాలంటే కుక్క కాటుకి చెప్పు దెబ్బ అన్న పరిస్థితిని అమెరికా చవిచూస్తోంది.

సెమి కండక్టర్ల తయారీకి సంబంధించిన టెక్నాలజీని చైనాకు ఎగుమతి చేయకూడదని అమెరికా నిషేధించింది. దానికి ప్రతిస్పందనగా చైనా యాంటిమొనీ అనే లోహాన్ని అమెరికాకు ఎగుమతి చేయకుండా నిషేధించింది (ఈ యాంటిమొనీని వివిధ "భద్రతా" సంబంధిత కార్యకలాపాలలో వినియోగిస్తారు.). దాని వలన అమెరికాలో యాంటిమొనీ ధర విపరీతంగా పెరిగింది. ఇటీవల తాము అమెరికా నుండి ముడిచమురు కొనుగోలును మొత్తంగా ఆపేస్తున్నామని చైనా ప్రకటించింది. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ. ఇప్పటికే అమెరికన్ చమురు దిగుమతులను చైనా తగ్గించుకుంటూ వస్తోంది. 2023లో 15.06 కోట్ల బ్యారెళ్ళ ముడిచమురును దిగుమతి చేసుకుంటే దానిని 2024లో 8.19 కోట్ల బ్యారెళ్ళకు తగ్గించుకుంది. అంటే 46 శాతం తగ్గింది. అమెరికా నుండి ముడిచమురును కొనుగోలు చేసే దేశాలలో రెండవ అతి పెద్ద కొనుగోలుదారుగా ఉండిన చైనా ఇప్పుడు ఆరవ స్థానానికి తగ్గింది. ఇప్పుడు పూర్తిగా ఆ దిగుమతులను అమెరికా నుండి నిలిపివేయబోతోంది.

ట్రంప్ హయాంలో అమెరికా ప్రపంచంలోనే అతి పెద్ద ముడి చమురు ఉత్పత్తిదారుగా, ఎగుమతిదారుగా తయారైంది. రష్యా నుండి యూరోపియన్ దేశాలు సహజ వాయువును దిగుమతి చేసుకోడానికి నిర్మించిన 'నార్డ్ స్ట్రీమ్' గ్యాస్ పైప్ లైన్‌ను 2022లో పేల్చివేయడం వెనుక సిఐఎ హస్తం ఉందని అమెరికన్ పాత్రికేయుడు సైమోర్ హెర్ష్ బలంగా వాదిస్తున్నాడు. అలా పేల్చివేయడం ద్వారా యూరప్ దేశాలు రష్యా నుండి దిగుమతి చేసుకునే బదులు అమెరికా మీద ఆధారపడవలసి వస్తుందన్నదే అమెరికా వ్యూహం. ఆ తర్వాత వాస్తవంగా అదే జరిగింది. కాని ఇప్పుడు చైనా అమెరికా నుండి చమురు కొనుగోలును నిషేధిస్తే అమెరికా కొత్త కొనుగోలుదారులను వెతుక్కోవలసి వస్తుంది.

అమెరికా నుండి ముడి చమురు దిగుమతులను నిలిపివేయాలని చైనా నిర్ణయించడం కేవలం ఒక తక్షణ వాణిజ్య ప్రతీకార చర్య మాత్రమే కాదు. అమెరికా మీద ఇంధన అవసరాల కోసం ఆధారపడే స్థితి నుండి బైటపడాలన్న ఆలోచన కూడా ఉంది. అలా ఆధారపడే స్థితి కొనసాగితే భవిష్యత్తులో అమెరికా ఎప్పుడైనా చైనాను బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉంటుంది.

అమెరికా నుండి వచ్చే ముడిచమురు దిగుమతులను నిలిపివేస్తే అప్పుడు చైనా ఇంధన అవసరాలు ఎలా తీరుతాయి? దీనిని పరిష్కరించడానికి రష్యా నుండి, ఇరాన్ నుండి, వెనిజులా నుండి ముడి చమురు దిగుమతులను పెంచుకోవాలని చైనా నిర్ణయించింది. ఈ మూడు దేశాలూ అమెరికా దాడులకు లక్ష్యంగా ఉన్న దేశాలే. అవన్నీ అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశాల నుండి ఎగుమతి అయ్యే ముడిచమురు ప్రస్తుతానికి చౌకగా దొరుకుతోంది. రష్యా నుండి ముడి చమురు కొనుగోలును పెంచితే అటు అమెరికా మీద ఆధారపడడమూ తగ్గుతుంది, ఇటు చౌకగా చమురు కూడా లభిస్తుంది. ఇది రెండు విధాలా చైనాకు ప్రయోజనకరమే.

దానికి భిన్నంగా ట్రంప్ యూరప్ మార్కెట్‌ను చేజిక్కించుకుని సాధించిన "విజయానికి" బదులు చైనా మార్కెట్‌ను కోల్పోయాడు. దానితోబాటు చైనాను ఒత్తిడి చేయగల శక్తి కూడా తగ్గిపోయింది.

చైనా అనుసరిస్తున్న ఈ వైఖరి పట్ల ట్రంప్ చాలా ఆగ్రహంతో ఉన్నాడు. చైనా అమెరికాతో వాణిజ్య యుద్ధానికి దిగుతోందని ఆరోపిస్తున్నాడు. ఐతే, అమెరికాయే ఈ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించింది అన్నది వాస్తవం. దానికి ప్రతిస్పందనగా చైనా రక్షణాత్మక చర్యలు చేపట్టింది. ఇంతకాలమూ నిస్సహాయంగా ఉండే బడుగు దేశాలను బెదరగొట్టడానికి, వాటిని తనకు అనుగుణంగా లొంగదీసుకోడానికి అమెరికా అనుసరిస్తున్న ఆంక్షల వ్యూహానికి భిన్నమైన దిశగా అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు మొదలయ్యాయి. ఇవి అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలహీనపరుస్తాయి. చాలా పరిమితమైన, వేళ్ళ మీద లెక్కించగల సంఖ్యలో ఉండే దేశాల మీద ఆంక్షలు విధించినంతకాలమూ ఆ ఆంక్షలు చాలా బలంగా ప్రభావం చూపగలిగాయి. ఆ దేశాలను లొంగదీసుకోడానికి తోడ్పడ్డాయి. కాని ఎప్పుడైతే అమెరికా ఆంక్షలకు గురయ్యే దేశాల సంఖ్య బాగా పెరిగిపోయిందో, అప్పుడు ఆ విధంగా ఆంక్షలకు గురైన దేశాల నడుమ ప్రత్యామ్నాయ వాణిజ్య ఏర్పాట్లకు ప్రాతిపదిక ఏర్పడింది. ప్రపంచంలోని దేశాలలో మూడవ వంతు దేశాలు గనుక అమెరికన్ ఆంక్షలకు గురైతే ఆ దేశాలు తమ నడుమ కుదుర్చుకునే ప్రత్యామ్నాయ ఒప్పందాలు అమెరికన్ ఆధిపత్యాన్ని కుదిపివేయగలుగుతాయి.

ఇంతకాలమూ నిస్సహాయంగా ఉండే బడుగు దేశాలను బెదరగొట్టడానికి, వాటిని తనకు అనుగుణంగా లొంగదీసుకోడానికి అమెరికా అనుసరిస్తున్న ఆంక్షల వ్యూహానికి భిన్నమైన దిశగా అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు మొదలయ్యాయి. ఇవి అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలహీనపరుస్తాయి. చాలా పరిమితమైన, వేళ్ళ మీద లెక్కించగల సంఖ్యలో ఉండే దేశాల మీద ఆంక్షలు విధించినంతకాలమూ ఆ ఆంక్షలు చాలా బలంగా ప్రభావం చూపగలిగాయి. ఆ దేశాలను లొంగదీసుకోడానికి తోడ్పడ్డాయి. కాని అమెరికా ఆంక్షలకు గురయ్యే దేశాల సంఖ్య బాగా పెరిగిపోయిందో, అప్పుడు ఆ విధంగా ఆంక్షలకు గురైన దేశాల నడుమ ప్రత్యామ్నాయ వాణిజ్య ఏర్పాట్లకు ప్రాతిపదిక ఏర్పడింది. ప్రపంచంలోని దేశాలలో మూడవ వంతు దేశాలు గనుక అమెరికన్ ఆంక్షలకు గురైతే ఆ దేశాలు తమ నడుమ కుదుర్చుకునే ప్రత్యామ్నాయ ఒప్పందాలు అమెరికన్ ఆధిపత్యాన్ని కుదిపివేయగలుగుతాయి.

ఈ పరిణామాల ప్రభావం అమెరికన్ డాలర్ మీద కూడా పడుతుంది. చైనా చమురు దిగుమతి చేసుకోబోయే ప్రధాన దేశాలలో రష్యా, ఇరాన్ ఇప్పటికే బ్రిక్స్ కూటమిలో ఉన్నాయి. ఇక మూడో దేశం వెనిజులా కూడా ఆ కూటమిలో చేరడానికి తయారుగా ఉంది. అంటే బ్రిక్స్ భాగస్వామ్య దేశాల నడుమ వాణిజ్యం పెరుగుతుంది అన్నమాట. ఈ వాణిజ్యం డాలర్ మాధ్యమంలో జరగవలసిన అవసరం ఏమీ లేదు. ఇప్పటికి ఇంకా ఒక ప్రత్యామ్నాయ కరెన్సీ ఏది అన్న విషయంలో ఒక నిర్ణయం ఏదీ జరగలేదు. కాని బ్రిక్స్ దేశాల నడుమ జరిగే వాణిజ్యంలో డాలర్‌కు ఏ పెత్తనమూ ఉండదు అన్నది మాత్రం స్పష్టం. ఇటీవల కజన్‌లో జరిగిన బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశపు సందేశం ఇదే.

చమురు దిగుమతికి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకున్న క్రమంలో నుంచే డాలర్‌కు ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకునే క్రమం కూడా మొదలౌతుంది. అమాంతంగా ఒక్కసారి డాలర్ పెత్తనం అదృశ్యం అయిపోదు. కాని దాని ఆధిపత్యం దెబ్బ తినే దిశగా పరిణామాలు మొదలయ్యాయని ఖచ్చితంగా చెప్పవచ్చు.

ఇది సామ్రాజ్యవాద పెత్తనం నుండి విముక్తి పొందేందుకు అవకాశాలను పెంచే పరిణామం అని చెప్పవచ్చు. మూడవ ప్రపంచ దేశాలను తన గుప్పెట్లో ఇరికించుకున్న నయా ఉదారవాద వ్యవస్థ ఇంక ముందుకు పోగలిగిన పరిస్థితి లేదు. దాని ముందు దారి మూసుకుపోయింది. దాని ఫలితంగా శ్రామిక ప్రజలు అనుభవించే కష్టాలు మిక్కుటమౌతున్నాయి. ఈ నయా ఉదారవాద వ్యవస్థ చట్రం పరిధి లోపటే ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారం అనేది లభించదు అన్నది స్పష్టం. ఐతే, ఈ చట్రాన్ని బద్దలుగొట్టుకుని బైటపడే క్రమం కూడా కష్టాల మయమే. నయా ఉదారవాద విధానాల వలన ప్రస్తుతం ఎక్కువగా ఎవరు బాధితులుగా ఉన్నారో వారే ఆ చట్రం నుండి బైట పడే క్రమంలో కూడా ఎక్కువ బాధలను ఎదుర్కోవలసి వస్తుంది.

ఉదాహరణకు: ఏ మూడవ ప్రపంచ దేశమైనా నయా ఉదారవాద చట్రాన్నుంచి బైటపడి ప్రజలకు అనుకూలంగా ఆర్థిక వ్యవస్థను నిర్వహించాలని నిర్ణయించిందనుకుందాం. అప్పుడు ఆ దేశంలోని పెట్టుబడులు వెంటనే బైటకు తరలిపోతాయి. అలా పెట్టుబడులు బైటకు తరలిపోకుండా ఆంక్షలు విధించారనుకుందాం. అప్పుడు బైట నుండి ఆ దేశానికి వచ్చే పెట్టుబడుల ప్రవాహం నిలిచిపోతుంది. అనతి కాలంలోనే ఆ దేశపు వాణిజ్య లోటు పెరిగిపోతుంది. అలా జరగకుండా ఉండాలంటే ఆ దేశం ఎగుమతుల, దిగుమతుల మీద కూడా నియంత్రణ విధించాలి. దానివలన దేశంలో ప్రజలకు కావలసిన వస్తువులకు కొరత ఏర్పడుతుంది. వాటి ధరలు పెరుగుతాయి. అప్పుడు ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది. నయా ఉదారవాద చట్రం నుండి బైట పడడానికి ఒక దేశం చేసే ప్రయత్నాలు ఆ మార్పు జరిగే క్రమంలో ప్రజలను ఈ మాదిరిగా కష్టాలకు గురి చేస్తాయి.

ఐతే, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఏదైనా ఏర్పాటు గనుక జరిగితే ఈ కష్టాలు చాలా మేరకు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆ యా దేశాల నడుమ జరిగే ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందాలు ఇందుకు దోహదం చేస్తాయి. సోవియట్ యూనియన్ ఉనికిలో ఉన్న కాలంలో చాలా దేశాలతో అది ఇటువంటి ఒప్పందాలను కుదుర్చుకునేది. ఆ ఒప్పందాలు ఉభయ దేశాలకూ ప్రయోజనకరంగా ఉండేవి. ఇప్పుడు అటువంటి ఒప్పందాలకు, నయా ఉదారవాద చట్రాన్ని బద్దలుగొట్టుకుని బైట పడడానికి అవకాశాలు పెరుగుతున్నాయి. చైనా తన ముడిచమురు దిగుమతుల కోసం చేసుకుంటున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అటువంటి అవకాశాల పెరుగుదలకు సంకేతం.

(స్వేచ్ఛానుసరణ)

అభిప్రాయం

కార్పొరేట్ ఒత్తిళ్లలో విద్యార్థులు



భావిభారత పౌరులైన విద్యార్థులు కళాశాలలు పెట్టే ఒత్తిళ్లకు బలవుతున్నారు. వారానికి ఏడు రోజుల పాటు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు చదువుల పేర విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలలో బంధీలవుతున్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఫీజులు కడుతున్న తల్లిదండ్రులు ర్యాంకుల మాయలో పడి, దాని వలన జరిగే నష్టాన్ని గ్రహించలేకపోతున్నారు.

నిబంధనలు ఇలా చెప్తున్నాయి

రాష్ట్రంలో దాదాపుగా 13,249 ప్రైవేట్ స్కూళ్లు, 3568 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో అధిక భాగం కార్పొరేట్ విద్యా సంస్థలే. ఇక్కడ లక్షలాది మంది చదువుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైమరీ పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, యు.పి, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలి. వీటిలో కూడా వారానికి మూడు రోజులు గంటపాటు ఆటలు ఆడించాలి. ఇక కళాశాలల విషయానికొస్తే ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిర్వహించాలి. మన రాష్ట్రంలో 90 శాతం విద్యా సంస్థలు నిబంధనలు పాటించిన పాపాన పోలేదు. ఎన్.సి.ఆర్.బి నివేదిక ప్రకారం ఈ ఒత్తిడి తట్టుకోలేక 2014 నుంచి 2022 వరకు 3690 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక్క 2022 సంవత్సరంలోనే 575 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. దీన్నిబట్టే విద్యార్థులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారనేది మనం అర్థం చేసుకోవచ్చు.

ప్రభుత్వం ఏం చేస్తున్నది?

ఈ వారంలోనే ఇంటర్మీడియట్ బోర్డు ఒక ప్రకటన విడుదల చేసింది. అదేమిటంటే ఒత్తిడి తగ్గించడం కోసం ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రద్దు చేస్తున్నామని తెలిపింది. పరీక్షల రద్దు వలన ఒత్తిడి తగ్గుతుందనుకోవడం హాస్యాస్పదం. అసలు కార్పొరేట్ విద్యా సంస్థల అధిపతి అయిన మంత్రి పి.నారాయణను విద్యా కమిటీలో పెట్టడం ద్వారా ప్రభుత్వం ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందో అర్థం కావడం లేదు. ఈ మధ్యనే పాఠశాలలో వంద రోజుల కార్యక్రమం పెట్టింది. వంద రోజులు పాటు విశ్రాంతి లేకుండా చదువుల పేరుతో విద్యార్థులను వేధిస్తే వారు ఏమైపోతారోననే ఆలోచన కూడా లేకుండా పోయింది.

తల్లిదండ్రులారా ఆలోచించండి...

తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరుస్తున్న తల్లిదండ్రులు ఒక విషయం ఆలోచించాలి. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కాదు కదా అసలు వారికి భవిష్యత్తు లేకుండా పోతుంది ఈ విధానాల వల్ల. అనేక మంది విద్యార్థులు ర్యాంకుల వేటలో సాగలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకొంతమంది విద్యార్థులు ఒత్తిడిని లోలోపల దాచుకుంటూ ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఇదే సందర్భంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని గ్రహించాలి. ఆ ఒత్తిడిని అధిగమించేలా ప్రణాళికలు రూపొందించాలి.

- జె.రవి కుమార్,
ఎస్.ఎఫ్.ఐ విజయనగరం జిల్లా ఉపాధ్యక్షులు.

జనవాక్యం

వేతన జీవులకు దక్కేనా ఊరట!

ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను పార్లమెంటులో ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టబోతున్నారు. ముఖ్యంగా మధ్య తరగతి వేతన జీవులకు ఊరట కల్పించే విషయాలను ఆర్థిక మంత్రి ప్రకటిస్తారని ఈసారి కూడా కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు. గతేడాది బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచుతారని వేతన జీవులు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం రూ.15 లక్షలు పైబడి వార్షికాదాయం పొందుతున్న వారికి 30 శాతం పన్ను వర్తిస్తుంది. ఈ మొత్తాన్ని రూ.18 లక్షలు, రూ.20 లక్షలు పైన సంపాదిస్తున్న వారికి మాత్రమే వర్తింప చేయాలని, అలాగే పాత పన్ను విధానంలో ఉన్న ప్రస్తుత ట్యాక్స్ శ్లాబులను కూడా సవరిస్తారని వేతన జీవులు అంతా ఎదురు చూస్తున్నారు. ఆ దిశగా ఆర్థిక మంత్రి ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెడతారా?

- దాసం వెంకటరెడ్డి,
ఊరదాళ్ళపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps@gmail.com

ఎస్ఇజెడ్‌లో అభిజిత్ కార్మికుల విజయం

పోరాటం

అప్పజెప్పిన పని మౌనంగా చేసి వెళ్లాలి తప్ప హక్కుల గురించి మాట్లాడకూడదని, కార్మిక సంఘాలు ఏర్పాటు చేయకూడదని ఆంక్షలు విధించే ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్)లో సైతం కార్మికులు పోరు బాట పడితే యాజమాన్యం దిగిరావాల్సిందేనని చూపిన ఉద్యమమిది.

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లోని అభిజిత్ ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీ 2024 అక్టోబర్ 13న అక్రమ లే ఆఫ్ ప్రకటించింది. కనీసం లే ఆఫ్ సమాచారం కార్మికులకుగాని, కార్మికశాఖకు గాని తెలుపలేదు. ఈ పరిశ్రమలో పని చేస్తున్న వెయ్యి మంది కాంట్రాక్టు, పర్మినెంట్ కార్మికుల్లో అత్యధిక మంది సెజ్‌లో భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలవారే. వీరిలో అత్యధికులు పదేళ్ల నుంచి పనిచేస్తున్నారు. 40 సంవత్సరాల వయసు దాటిన కార్మికులు ఎక్కువ మంది వున్నారు. వీరిని ఇతర పరిశ్రమల్లో పనిలోకి తీసుకోరు. అభిజిత్ పరిశ్రమ అక్రమ లే ఆఫ్ ఎత్తి వేసి...పనులు కల్పించాలని, దసరాకు ఇవ్వాల్సిన బోనస్ చెల్లించాలని, కంపెనీ తెరవకపోతే చట్టప్రకారం సెటిల్మెంట్ చేయాలన్న డిమాండ్‌పై పోరాటం జరిగింది. లే ఆఫ్ ప్రకటించిన అక్టోబర్ 13న కంపెనీ గేట్ దగ్గర ఈ పోరాటం ఆరంభమైంది. స్థానిక పోలీసులు రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెబుతూనే, ఎస్ఇజెడ్‌లో ఆందోళన చేయకూడదని హెచ్చరికలు జారీ చేశారు. ధర్నాలు చేస్తే కేసులు పెడతామని భయపెట్టారు. కార్మికులు ఏ మాత్రం బెదరలేదు. పోరాటం నుంచి వెనక్కు తగ్గలేదు. కార్మికుల పోరాటాన్ని బలహీనపర్చేందుకు పలువురు రాజకీయ నేతలూ ప్రయత్నించారు. వారు పోరాటాల్లోకి వెళ్లకుండా నిరోధించారు. పట్టు వీడకుండా, ధైర్యం సడలకుండా సిఐటియు నేతృత్వంలో 35 రోజుల పాటు వివిధ రూపాల్లో కార్మికులు పోరాటం నిర్వహించారు.

కార్మికులు విఎస్ఇజెడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయానికి కూర్మన్నపాలెం జంక్షన్ నుండి దువ్వాడ వరకు నాలుగు కిలోమీటర్లు ర్యాలీ, నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. లేబర్ అధికారులు, కాంట్రాక్టర్లు, యాజమాన్యం-కార్మికులు, సిఐటియు ప్రతినిధులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. అంతవరకు మొండికేసిన అభిజిత్ యాజమాన్యం దిగొచ్చింది.

ఎస్ఇజెడ్ పరిశ్రమల్లో కార్మికుల సమస్యపై కార్మిక సంఘ (సిఐటియు) ప్రతినిధులను చర్చలకు పిలవడం ఇదే తొలిసారి. కంపెనీ నడపలేమని, కార్మికులకు ఇవ్వాల్సిన 44 రోజుల వన్ మంత్ నోటీసు పే, బోనస్, ఐదు సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి గ్రాడ్యుటి, పరిశ్రమ తెరిస్తే మళ్లీ విధుల్లోకి తీసుకోవాలన్న అంశాలతో లిఖిత పూర్వక ఒప్పందం జరిగింది. యాజమాన్యం వారం రోజుల్లో బోనస్ చెల్లించింది. ఇంకా బకాయి పడ్డ గ్రాట్యూటీ 50 శాతం చెల్లింపు కోసం సిఐటియు పోరాడుతోంది. ఎస్ఇజెడ్‌లో సమ్మెలు, ధర్నాలు చేయకూడదని ప్రభుత్వ యంత్రాంగం పదేపదే హెచ్చరికలు చేసినా, ఆందోళన చేసినా, వారికి ఏ పరిశ్రమల్లో పనులు లేకుండా చేస్తామని బెదిరించినా అభిజిత్ కార్మికులు ఐక్యంగా పోరాడి చట్ట ప్రకారం తమకు రావాల్సిన బకాయిలు సాధించుకున్నారు. ఈ పోరాటం ఎస్ఇజెడ్ పరిశ్రమ కార్మికులు, ఉద్యోగులలో ధైర్యం నింపింది.

- ఆర్. రాము,
అనకాపల్లి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,
సెల్: 9492343600

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

(Notice Under Sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)

RP. No.1088 of 2018 in OA No.282 of 2014

Bank of Maharashtra, Eluru Branch, Eluru
Versus
Sri Manadalapu Venkata Radha Krishna & Another

To,
CD 1) **Sri Manadalapu Venkata Radha Krishna S/o Subba Rao,** D.No.4-10, Chakkapalli, Musunuru Mandalam, Krishna District..
(CD 2) **Sri Ganne Srinivasa Rao S/o. Sri Rama Mohan Rao,** S-3, Venkatarama Towers, LIC Office Road, Jangareddygudem, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam** in **OA/282/2014** an amount of **Rs. 10,47,437/- (Rupees Ten Lakh Forty Seven Thousand Four Hundred Thirty Seven Only)** with future interest @10.30% per annum with monthly rests w.e.f. **29/OS/2014** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within **15 days** of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 28-01-2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay:
   (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this Date: **17-12-2024.**
Sd/- Recovery Officer

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

(Notice Under Sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)

R.P. No.490 of 2017 in OA No.390 of 2014

Bank of Maharashtra, Eluru Branch, Eluru
Versus
Sri Srinivasa Rao Ganne & Another

To,
CD 1) **Sri Srinivasa Rao Ganne S/o. Vishnu Murthy,** Gandigunta, Vuyyuru, Krishna District-521165.
(CD 2) **Sri Ganne Srinivasa Rao S/o. Sri Rama Mohan Rao,** S-3, Venkatarama Towers, LIC Office Road, Jangareddygudem, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam** in **OA/390/2014** an amount of **Rs.10,54,735/- (Rupees Ten Lakh Fifty Four Thousand Seven Hundred Thirty Five Only)** with future interest (@10.30% per annum with monthly rests W.e.f. **12/06/2014** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within **15 days** of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 28-01-2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay:
   (a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
   (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this Date: **17-12-2024.**
Sd/- Recovery Officer

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA) 31-31-21, Narayana Bhavanam, Saibaba Street, Daba Gardens, Visakhapatnam-530020

DEMAND NOTICE

(Notice Under Sections 25 to 28 of the Recovery of Debts & Bankruptcy Act, 1993 and Rule 2 of Second Schedule to the Income Tax Act, 1961)

R.P. No.146 of 2018 in OA No.387 of 2014

Bank of Maharashtra, Eluru Branch, Eluru
Versus
Sri Nandigam Kiran Babu & another

To,
CD 1) **Sri Nandigam Kiran Kumar S/o. Malli Arjuna Rao,** H.No.2-11-2, Gokavaram, Musunuru Mandal, Krishna District.
(CD 2) **Sri Ganne Srinivasa Rao S/o. Sri Rama Mohan Rao,** S-3, Venkatarama Towers, LIC Office Road, Jangareddygudem, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, **Debts Recovery Tribunal Visakhapatnam** in **OA/387/2014** an amount of **Rs.10,54,427/- (Rupees Ten Lakh Fifty Four Thousand Four Hundred Twenty Seven Only)** with future interest @10.30% per annum with monthly rests w.e.f. **12/06/2014** till realization and costs has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within **15 days** of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 28-01-2025 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will be liable to pay:
   (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
ఏదైతే దిగువసంతకందారు అయిన **మెస్సర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటీజైషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అధికారాలు అధ్యాయనం చేస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపల తదుపరి వడ్డీ మరియు సదరు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు రుణగ్రహీతలు **(పేరులు మరియు చిరునామా దిగువ పేర్కొనబడినాయి)** పిలుస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి అందించిన అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ దిగువ వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైంది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ **మెస్సర్స్. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును. రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా మరియు రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరణ	స్వాధీనతా తేది
1.	రుణ ఖాతా నెం(లు) : HL01RAS000016485 శ్రీ/శ్రీమతి సుధాకర్ బద్దుల, శ్రీ/శ్రీమతి శిరాష బద్దుల, ఇరువురి నివాసం : డో.నం.8-6-74, 1వ అంతస్తు, సాయి కృష్ణ హాస్టల్ ప్రక్కన, సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్-522403. ఇక్కడ కూడా : అపార్టుమెంట్, సత్తెనపల్లి మున్సిపాలిటీ గుంటూరు జిల్లా, సాయి కృష్ణ హాస్టల్ వద్ద, పెదకురపాడు 522403.	29-12-2023	28.12.2023 నాటికి రూ. 24,74,267/- (ఇరవై నాలుగు లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., సత్తెనపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వడవల్లి గ్రామం, రఘురామ్ నగర్ ఏరియా, పృధ్వీ గర్డినియ అపార్టుమెంట్, సర్వే డో.నం.12, డో.నం.11-5-10/4, ప్రస్తుత డో.నం.11-6-7/4, వార్డు 9, విస్తీర్ణం 1621.83 చ.గ.లు. అపార్టుమెంట్ హద్దులు : తూర్పు : కంచేటి అప్పారావు మొదలైనవారి ఆస్తి 72.6 అ.లు., దక్షిణం : 30 అ.లు వెడల్పు బజారు 201.4 అ.లు., పడమర : 50 అ.లు. వెడల్పు బజారు 72.6 అ.లు., ఉత్తరం : జిల్లా పరిషత్ ఆస్తి 201.4 అ.లు. షెడ్యూల్-బి : వడవల్లి గ్రామం, డో.నం.12, రఘురామ్‌నగర్, పృధ్వీ గార్డినియ అపార్టుమెంట్, ఆ 3వ అంతస్తులో సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.402 నిర్మాణ పరిధి 1621.83 చ.గ.లు. పై సైట్‌లో అవిభక్త పేర్కొనబడని వాటా బయట కొలిచే పరిధి 55.1 చ.గ.లు. మూడవ అంతస్తులోని ఎఫ్1 402 తో 1075 చ.అ.లు. ఫ్లాట్ ఏరియా తో పాటు సాధారణ ఏరియా తో పాటు స్టిల్ట్ ఫ్లోర్‌లో మిడ్‌సైజ్ కార్ పార్కింగ్ మరియు అన్నీ కిడ్స్ హక్కులతో సాధారణ సౌకర్యాలు, సాధారణ లిఫ్ట్, సాధారణ బోర్ వెల్, జనరేటర్ మరియు సాధారణ మార్గాలు మొదలైనవి. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నం.402 మరియు ఫ్లాట్ నం.403 మధ్య మెట్లకేస్ మరియు ఓపెన్ ప్రదేశం, దక్షిణం : పృధ్వీ గార్డినియ ఓపెన్ ఏరియా, పడమర : ఫ్లాట్ నం.402 మరియు ఫ్లాట్ నం.401 మధ్య ఓపెన్ ఏరియా, ఉత్తరం : కామన్ కారిడార్.	స్వాధీనతా నోటీసు : 16 - జనవరి-25

తేది : 17.01.2025
ప్రదేశం : గుంటూరు
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున అధీకృత అధికారి

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
బ్రాంచ్ చిరునామా: నెం. 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007,
మొబైల్: 7625079146, ఫోన్ నెం. 0863-2333064, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం- IV-A (నిబంధన 8 (6) చూడుము)
స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గుంటూరు** బ్రాంచి యొక్క అధీకృత అధికారి **భౌతికముగా స్వాధీనం** చేసుకొని **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతల నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన **తేది: 11-02-2025న** అమ్ముటకు నిర్ణయించడమైనది.

క్ర. సం.	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం తేది:21-01-2025 నాటికి	రిజర్వు ధర	ధరావతు	ఆస్తి యొక్క వివరములు
1	శ్రీమతి లింగంపల్లి అరుణ (రుణగ్రహీత) మరియు శ్రీ లింగంపల్లి ఆంజనేయులు (సహ-రుణగ్రహీత)	03-05-2024	రూ.11,33,460/- (రూపాయలు పదకొండు లక్షల ముప్పై మూడు వేల నాలుగు వందల అరవై మాత్రమే)	రూ. 8,90,000/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై వేలు మాత్రమే)	రూ. 89,000/- (రూపాయలు ఎనభై తొమ్మిది లక్షలు మాత్రమే)	గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, ప్రత్తిపాడు మండలం, యనమదల గ్రామ పంచాయితీ, యనమదల గ్రామ పరిధిలోని కొనుగోలు చేసిన పి.ఆర్.నెం. 13/15, ప్లాట్ నెం. 13 (భాగం) దక్షిణం, విస్తీర్ణం 260 చ.గ.లలో డి.నెం. 340-4ఎ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల భూమి, **దక్షిణం:** 55 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 13 ఆస్తి యొక్క ఉత్తర భాగం. ఈ సరిహద్దులలో 260 చ.గ.లు లేదా 217.38 చ.మీ.ల విస్తీర్ణం గల సైట్.
2	శ్రీమతి బోరుగడ్డ పార్వతి (రుణగ్రహీత) మరియు శ్రీమతి నివేదిత (సహ-రుణగ్రహీత)	03-05-2024	రూ. 11,44,862/- (రూపాయలు పదకొండు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల అరవై రెండు మాత్రమే)	రూ. 8,00,000/- (రూపాయలు ఎనిమిది లక్షలు మాత్రమే)	రూ. 80,000/- (రూపాయలు ఎనభై వేలు మాత్రమే)	గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, ప్రత్తిపాడు మండలం, యనమదల గ్రామ పంచాయితీ, యనమదల గ్రామ పరిధిలోని కొనుగోలు చేసిన పి.ఆర్.నెం. 13/15, ప్లాట్ నెం. 16 (భాగం) ఉత్తరం, ప్లాట్ నెం. 17 (భాగం) దక్షిణం, విస్తీర్ణం 250 చ.గ.లలో డి.నెం. 340-4ఎ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 16 ఆస్తి యొక్క భాగం, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 17 ఆస్తి యొక్క ఉత్తర భాగం. ఈ సరిహద్దులలో 250 చ.గ.లు లేదా 209.02 చ.మీ.ల విస్తీర్ణం గల సైట్.
3	శ్రీ షేక్ సుభాని (రుణగ్రహీత) మరియు శ్రీమతి షేక్ హాఫియా (సహ-రుణగ్రహీత)	03-05-2024	రూ. 12,04,144/- (రూపాయలు పన్నెండు లక్షల నాలుగు వేల నూట నలభై నాలుగు మాత్రమే)	రూ. 8,00,000/- (రూపాయలు ఎనిమిది లక్షలు మాత్రమే)	రూ. 80,000/- (రూపాయలు ఎనభై వేలు మాత్రమే)	గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-జిల్లా, ప్రత్తిపాడు మండలం, యనమదల గ్రామ పంచాయితీ, యనమదల గ్రామ పరిధిలోని కొనుగోలు చేసిన పి.ఆర్.నెం. 13/15, ప్లాట్ నెం. 7 (భాగం) దక్షిణం ప్లాట్ నెం. 8 (భాగం) ఉత్తరం, విస్తీర్ణం 250 చ.గ.లలో డి.నెం. 340-4సి1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 8 దక్షిణ భాగం యొక్క ఆస్తి, **పడమర:** మర్రి వాసు ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 17 ఆస్తి యొక్క ఉత్తర భాగం. ఈ సరిహద్దులలో 250 చ.గ.లు లేదా 209.02 చ.మీ.ల విస్తీర్ణం గల సైట్.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx)** వద్ద లభించును. ఇ-వేలంలో పాల్గొనడానికి **www.bankeauctionwizard.com** లింక్‌ను రెఫర్ చేయండి.

తేది: 21-01-2025, ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

kotak
కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటిటీ నం. L65110MH1985PLC038137
నమోదిత కార్యాలయం : 27బికెసి, సి-27, జి-బ్లాక్ బంద్ర కుర్ల కాంప్లెక్స్ బంద్ర (ఈస్ట్) ముంబయి-400051
శాఖా కార్యాలయం : 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్డు, సోమాజిగూడ, హైదరాబాద్-500082.

అనుబంధం-IV-A (రూల్ 8(6) నిబంధనను సూచించారు)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6) తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం కం విక్రయ నోటీసు.
రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖా పెట్టబడిన ఆస్తి/ఛార్జ్‌చేయబడిన/దిగువ వివరించిన స్థిరాస్తిని కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయం/భౌతికంగా స్వాధీన పరచుకోవడమైనది. బ్యాంక్‌కు ఉన్న బకాయి రికవరీ కొరకు **24.02.2025న "ఎక్కడ ఉంది అక్కడే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమైనా"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. **16-జనవరి-2025 నాటికి రూ.6,59,11,642.37/- (ఆరు కోట్ల యాభై తొమ్మిది లక్షల పదకొండు వేల ఆరు వందల నలభై రెండు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)** బకాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌కి చెల్లించాల్సిన కాంట్రాక్టు రేటులో వడ్డీ, అదనపు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో చెల్లించమని పిలువబడిన రుణగ్రహీతలు **1. మెసెర్స్.అంకుర్ ఎంటర్‌ప్రైజెస్,** దీని ప్రొప్రైటర్. శ్రీ.అశోక్ కుమార్ జైన్, డో.నం.563, జి టి రోడ్డు, గుంటూరు-522005 (రుణగ్రహీత), **2. శ్రీ.అశోక్ కుమార్ జైన్, తండ్రి. శ్రీ.హీరాలాల్ జైన్,** డో.నం.4-5-27/4, విద్యా నగర్, 3/2 వ లేన్, జైన్ హౌస్, పట్టాభిపురం, గుంటూరు-522006. ఇక్కడ కూడా : శ్రీ.అశోక్ కుమార్ జైన్, తండ్రి. శ్రీ.హీరాలాల్ జైన్, ఫ్లాట్ నం.502, గ్రాండ్ ప్యాలెస్, విద్యానగర్ 3వ లైన్, 4వ క్రాస్, గుంటూరు-522 007 (సహ రుణగ్రహీత/హామీదారులు), **3. శ్రీ.అంకుర్ జైన్ బర్జాయిత, తండ్రి. శ్రీ.అశోక్ కుమార్ జైన్,** డో.నం.4-5-27/4, విద్యా నగర్, 3/2వ లేన్, జైన్ హౌస్, పట్టాభిపురం, గుంటూరు-522006. ఇక్కడ కూడా : శ్రీ.అంకుర్ జైన్ బర్జాయిత, తండ్రి. శ్రీ.అశోక్ కుమార్ జైన్, డో.నం.4-5-27/4, విద్యా నగర్, 3/2వ లేన్, జైన్ హౌస్, పట్టాభిపురం, గుంటూరు-522006. ఇక్కడ కూడా : శ్రీ.అంకుర్ జైన్ బర్జాయిత, తండ్రి.శ్రీ.అశోక్ కుమార్ జైన్, ఫ్లాట్ నం.502, గ్రాండ్ ప్యాలెస్, విద్యానగర్ 3వ లేన్, 4వ క్రాస్, గుంటూరు-522 007 (రుణగ్రహీత) స్థిరాస్తులు/ఆస్తి యొక్క సంక్షిప్త వివరణ తెలిసిన భారాలు మరియు విక్రయానికి సంబంధించిన కొని నిబంధనలు:

లోను అకౌంట్ నం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత (లు)/ హామీదారు(లు) పేర్లు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	రిజర్వు ధర (ఆర్‌పి)	ఇఎమ్‌డి (ఆర్‌పి యొక్క 10 శాతం) మరియు చివరి తేది	తనఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం	మొత్తం బకాయి	ఏవైనా తెలిసిన భారాలు
BBA_WC 8912144065, BBA_WC 7747TL0100000088, BBA_WC 7747TL0100000080, BBA_WC 7747TL0100000036 & BBA_WC 7747CL0100000038 (CRN 289797570)	1. మెసెర్స్.అంకుర్ ఎంటర్‌ప్రైజెస్, 2. శ్రీ.అశోక్ కుమార్ జైన్, 3. శ్రీ.అంకుర్ జైన్ బర్జయిత	14.09.2023 నాటికి రూ.5,02,97,753.10/- (ఐదు కోట్ల రెండు లక్షల తొంభై ఏడు వేల ఏడు వందల యాభై మూడు రూపాయల పది పైసలు మాత్రమే)	Rs.5,00,00,000/-	రూ. 50,00,000/- 10 శాతం ఇఎమ్‌డి మొత్తం మరియు బిడ్ సమర్పణకు చివరి తేది 21-ఫిబ్రవరి-2025, సా.4 గం.కు ముందు	04-ఫిబ్రవరి-2025 మరియు 05-ఫిబ్రవరి-2025, ఉ.11.00గం. నుండి మ.3.00గం.	24-ఫిబ్రవరి-2025 మరియు మ.02.00 గం. నుండి 3.00 గం.	16-జనవరి-2025 నాటికి రూ. 6,59,11,642.37/-	లేవు

ఆస్తి/స్థిరాస్తుల వివరాలు : **తనఖా ఆస్తులు :** గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని అంకిరెడ్డిపాలెం యొక్క సర్వే నం.245/4 లో ఉన్న ఖాళీ స్థలం పరిధి ఎ.లు. 0.63 సెంట్లు. లేదా హెచ్ఇ 0.252 రూఫ్ కొలత ఎ.లు. 0.63 సెంట్లు. మరియు విద్యుత్ ఇన్‌స్టాలేషన్ తో కలిపి ఇప్పటికే అందులో ఉన్న అన్నీ భవనాలు మరియు నిర్మాణాలు మరియు భవనాలు మరియు నిర్మాణాలు సంబంధిత తనఖాలు మరియు దానికి అన్ని చేర్పుల తేదీ నుండి/తర్వాత ఎప్పుడైనా అక్కడ నిర్మించబడవచ్చు/నిర్మించవచ్చు మరియు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిష్యత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి మరియు **హద్దులు : తూర్పు :** రోడ్డు 159 లిం.లు., **దక్షిణం :** వ్యవసాయ ఫాములకు చెందిన స్థలం 408 లిం.లు., **పడమర :** వ్యవసాయ ఫాములకు చెందిన స్థలం 144 లిం.లు., **ఉత్తరం :** కుంచకర్ల ఎలిజిబెత్‌కు చెందిన స్థలం 417 లిం.లు. ఈ సరిహద్దుల స్థలం పరిధిలో ఎ.లు. 0.63 సెంట్లు. లేదా హెచ్ఇ 0.252 రూఫ్, స్వాధీనం ఇవ్వబడిన మరియు అమ్మబడిన ఆస్తి పట్టా నం.1086, పట్టాదారు పాస్ బుక్ టైటిల్ డీడ్ మరియు నల్లపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ పత్రంతో పాటు అసైన్డ్ భూమి ధ్రువీకరణ పత్రం సమర్పించబడలేదు.

బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెసెర్స్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వారి వెబ్ పోర్టల్ **www.bankeauctions.com** లో వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. ఎటువంటి కారణం చెప్పకుండానే ఏ సమయంలోనైనా ఇ-వేలం రద్దు చేయడానికి సంపూర్ణ విచక్షణ అధీకృత అధికారికి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మొదలైన వాటిని కలిగి ఉన్న ఇ-వేలం విక్రయ టెండర్ డాక్యుమెంట్ యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి అందించిన లింక్ **www.bankeauctions.com & https://www.kotak.com/en/bank-auctions.html** ను చూడండి. శ్రీ.రామచంద్రన్, మొబైల్- 9515662010, శ్రీ. నాగేంద్ర-8976898308, శ్రీ.కరుణ్-9686812683 కూడా సంప్రదించవచ్చు.

తేది :22-జనవరి-2025/ ప్రదేశం : గుంటూరు,
సం/- (అధీకృత అధికారి), కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్

బిజెపి మేనిఫెస్టోలు దేశానికి ప్రమాదకరం : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : బిజెపి మేనిఫెస్టోలు రాజధాని ఢిల్లీతో సహా యావత్ దేశానికే ప్రమాదకరమని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ మంగళవారం చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి మంగళవారం రెండవ మేనిఫెస్టోను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ మేనిఫెస్టోలపై కేజ్రీవాల్ ఘాటుగా స్పందించారు. 'బిజెపి ఇప్పటివరకు రెండు సంకల్ప్ పత్రాలు (మేనిఫెస్టోలు) విడుదల చేసింది. ఇవి రెండూ కూడా ఢిల్లీతో పాటు దేశానికి ప్రమాదకరం' అని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యుత్‌ను నిలిపివేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల క్రితం బిజెపి విడుదల చేసిన మొదటి సంకల్ప్ పత్ర్‌లో మొహల్లా క్లినిక్‌లను నిలిపివేస్తామని ప్రకటించిందని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువును అడ్డుకుంటామని పేర్కొందని అన్నారు. పేద విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య అందిస్తామని బిజెపి ప్రకటించింది. ఇదిచాలా ప్రమాదకరమైన పార్టీ అని, ఆ పార్టీ పట్ల ఢిల్లీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. 'బిజెపికి ఓటు వేస్తే మీ ఇంటి బడ్జెట్ చెదిరిపోతుంది. మీరు ఢిల్లీలో నివసించలేరు' అని అన్నారు. ఆప్ ప్రభుత్వం 18 లక్షల మంది పేద పిల్లలను పాఠశాలల్లో చేర్పించి ఉచిత విద్యను అందించిందని కేజ్రీవాల్ అన్నారు.

భారత్‌లో ఉపాధి మార్కెట్‌కు ప్రోత్సాహం అవశ్యం

- డావోస్‌లో ఆర్‌బిఐ మాజీ చీఫ్ రాజన్

డావోస్ : భారత్‌లో ఉపాధి మార్కెట్‌కు మరింత ప్రోత్సాహమందించాల్సిన అవసరాన్ని ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ నొక్కి చెప్పారు. దేశంలో మౌలిక సదుపాయాల రంగంలో మోడీ ప్రభుత్వ హయాంలో చాలా కృషి జరిగిందని ఆయన అభినందించారు. అయితే ఉపాధి మార్కెట్‌ను వృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సి వుందన్నారు. ఇందుకోసం రాబోయే బడ్జెట్‌లో నిర్దిష్ట చర్యలు చేపడతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల వినిమయాన్ని పెంచాల్సిన అవసరం వుందని, ఇదే ఉపాధి మార్కెట్‌కు ఊతమిచ్చే మరో కీలకమైన మూల స్తంభమని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ 6 శాతం రేటుతో వృద్ధి సాధిస్తోందని అన్నారు. రాబోయే 25ఏళ్ళలో కూడా అమెరికా డాలర్ మాత్రమే ఆధిపత్యాన్ని చెలాయిస్తుందని ప్రజలు భావిస్తున్నారని గుర్తు చేయగా, కొత్తగా ఆవిర్భవిస్తున్న మార్కెట్ అయినట్లైతే, డాలర్ గురించి నిజంగా ఆందోళన చెందాలి కానీ ప్రస్తుత పరిస్థితుల గురించి తాను వ్యాఖ్యానించదలచుకోలేదన్నారు. బ్రిక్స్ దేశాల తరపున ఉమ్మడి కరెన్సీ వచ్చే అవకాశంలో ఇప్పట్లో లేదని తోసిపుచ్చారు. బ్రిక్స్ దేశాలకు ఉమ్మడి కరెన్సీ గురించి ఆలోచించాలంటే ఈలోగా మనం చాలా భౌగోళిక, రాజకీయ అంశాలను పరిష్కరించుకోవాల్సిన అవసరం వుందన్నారు.

సోషలిజం వైపు ప్రపంచం చూపు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ నాయకులు ఆర్ జానకిరాములు, ఎస్‌యుసిఐ నాయకులు అమర్‌నాథ్, ఎపి మహిళా సమాఖ్య నాయకులు అక్కినేని వనజ, ఐద్వా నాయకులు కె శ్రీదేవి తదితరులు ప్రసంగించగా, విశాలాంధ్ర బుక్ హౌస్ మేనేజర్ మనోహరనాయుడు అధ్యక్షత వహించారు. అంతకుముందు ప్రజానాట్య మండలి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి కళాకారులు ఉద్యమ గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, వై వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి బుక్‌హౌస్ మేనేజర్ లక్ష్మయ్య, సిపిఐ నాయకులు జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యుజిసి ముసాయిదా

రాష్ట్రాల హక్కులపై దాడి

- కేరళ ఉన్నత విద్యాశాఖ మంత్రి ఆర్ బిందు
- ముసాయిదాను వ్యతిరేకిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రికి లేఖ

తిరువనంతపురం : యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ముసాయిదా రాష్ట్రాల హక్కులపై చేస్తున్న దాడిగా కేరళ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ ముసాయిదాలో ప్రతిపాదించిన నిబంధనలను వ్యతిరేకిస్తూ ఆ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి ఆర్ బిందు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ఒక లేఖ రాశారు. ఈ ముసాయిదా నిబంధనలతో రాష్ట్ర చట్టసభ అధికారాలపై దాడి చేస్తున్నారని అందులో పేర్కొన్నారు. ముఖ్యంగా వైస్

ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించి ప్రతిపాదిత నిబంధనలు రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నాయని విమర్శించారు. దీనివల్ల విద్యా ప్రమాణాలు, నాణ్యత దెబ్బతింటాయని బిందు ఆందోళన వ్యక్తం చేశారు. వైస్ ఛాన్సలర్ల ఎంపిక ప్రక్రియను మొత్తంగా ఛాన్సలర్లకు అప్పగిస్తూ ముసాయిదా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ చర్య యుజిసి నిబంధనలు-2013ను పరిరక్షించే రాష్ట్రాల చట్టాల నిబంధనలను ఉల్లంఘిస్తోందని బిందు తెలిపారు. వైస్ ఛాన్సలర్ల ఎంపికకు విద్యాపరమైన అర్హతలను సడలించడం వల్ల విద్యా ప్రమాణాలు, నాణ్యత దెబ్బతింటాయని ఆమె హెచ్చరించారు. టీచర్లు, ఇతర విద్యా సిబ్బంది నియామక ప్రక్రియల్లో ప్రతిపాదిత మార్పుల గురించి కూడా ఆ లేఖ ఆందోళనలు వ్యక్తం చేసింది. ఈ ముసాయిదా నిబంధనలపై అధ్యయనానికి కేరళ ప్రభుత్వం త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ముసాయిదా నిబంధనలపై చర్చించడానికి ఎన్‌డిఎయేతర పాలిత రాష్ట్రాల విద్యా శాఖ మంత్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు కూడా డాక్టర్ బిందు ప్రకటించారు.

బిజెపి రాజ్యాంగానికి వ్యతిరేకం : ప్రియాంకగాంధీ

బెలగావి : రాజ్యాంగానికి బిజెపి వ్యతిరేకమని, అసమానతలతో కూడిన సమాజాన్ని ఆ పార్టీ కోర్టుకుంటుందని కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ విమర్శించారు. మంగళవారం బెలగావిలో జరిగిన జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీలో ప్రియాంక పాల్గొన్నారు. 1924 బెళగావి సెషన్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఈ ర్యాలీని ఏర్పాటు చేశారు. 'రిజర్వేషన్లు, సమానవకాశాలకు బిజెపి వ్యతిరేకం. అందుకే రాజ్యాంగాన్ని క్రమ పద్ధతిలో నిర్వీర్యం చేసి, సమసమాజం కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జరుగుతున్న ప్రయత్నాలను అంతం చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది' అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. అలాగే, న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు బిజెపి తన వంతు కృషి చేస్తోందని, ఆర్‌టిఐ వంటి ప్రజానుకూల చట్టాలను ఆ పార్టీ నాయకులు వ్యతిరేకిస్తున్నారని ప్రియాంక తెలిపారు. అవినీతిని వ్యవస్థీకృతం చేసేందుకు నిబంధనలను బిజెపి మారుస్తుందని, లోక్‌పాల్, ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలను బలహీన పర్చిందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని, కార్మిక చట్టాలను మార్చి కార్మికలను హక్కులను కాలరాశారని విమర్శించారు. హక్కుల కోసం పోరాడాలని రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియాంక గాంధీ ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఇది కేవలం పుస్తకం కాదు. ఇది మీ జీవితానికి రక్షణ కవచం. రాజ్యాంగం యొక్క అర్థం ఏమిటో.. అది మన జీవితంలో ఎలాంటి పాత్ర పోషిస్తుందో మనం తెలుసుకోవాలి' అని ప్రియాంక చెప్పారు.

పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి తప్పుకున్న అమెరికా

- ఫైలుపై సంతకం చేసిన ట్రంప్

వాషింగ్టన్: పారిస్ ఒప్పందం నుంచి అమెరికా మళ్లీ వైదొలగింది. అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అంటే సోమవారం రాత్రి ఇందుకు సంబంధించిన ఫైలుపై సంతకం చేశారు. పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా ఇలా బయటకు రావడం ఇది రెండోసారి. ప్రమాణ స్వీకార సందర్భంగా ట్రంప్ చేసిన ప్రసంగంలో స్వచ్ఛ ఇంధనం చాలా ఖరీదుతో కూడుకున్నది, పనికిమాలినదని అన్నారు, తన ప్రభుత్వం శిలాజ ఇంధనాలను తవ్వి తీసి, ఉపయోగించేందుకు రెట్టించిన పట్టుదలతో కృషి చేస్తుందని చెప్పారు. అంతే కాదు ఎనర్జీ ఎమర్జెన్సీని తాను డిక్లేర్ చేస్తానన్నారు. 'మేము డ్రిల్ చేస్తాం బేబీ డ్రిల్ చేస్తాం' అంటూ ట్రంప్ నినదించారు. 'ఈ భూ మండలంపై ఏ మ్యానుఫ్యాక్చరింగ్ దేశానికి లేనంత చమురు సంపద మనం కలిగి ఉన్నాం. వాటిని మనం ఉపయోగించుకుందాం' అని కూడా చెప్పారు. మానవాళికి పెను ముప్పుగా పరిణమిస్తున్న భూగోళం వేడెక్కడం సంబంధిత సంక్షోభాలను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సమాజం 2015 డిసెంబరులో పారిస్‌లో ఒక ఒప్పందానికి వచ్చింది. అనేక తర్జన భర్జనల అనంతరం 2016 సెప్టెంబరులో అమెరికా ఈ ఒప్పందంలో చేరింది. ప్రపంచంలో అత్యధిక స్థాయిలో హరిత వాయువులను విడుదలజేసే అతిపెద్ద కాలుష్యకారి అమెరికా. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి రాగానే పారిస్ ఒప్పందానికి చెల్లు చీటీ ఇచ్చారు. 2021లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జో బైడెన్ పారిస్ ఒప్పందంలో అమెరికా తిరిగి చేరేందుకు ఉద్దేశించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై తొలి సంతనకం చేశారు. ట్రంప్ రెండో సారి శ్వేత సౌధంలోకి అడుగిడిన వెంటనే చేసిన పారిస్ ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించడం ద్వారా ప్రజల ప్రయోజనాల కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే తనకు ముఖ్యమని చాటుకున్నారు.

అధ్యక్ష భవనంపై దాడికి పాల్పడిన నిందితులకు క్షమాభిక్ష

పోలీసులపై దాడికి పాల్పడిన వారితో సహా జనవరి 6న అధ్యక్ష భవనంపై దాడికి పాల్పడిన నిందితులకు అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష జారీ చేశారు. 47వ అధ్యక్షునిగా ట్రంప్ వైట్‌హౌస్‌కి తిరిగి వచ్చిన తర్వాత సోమవారం తన మొదటి అధికారిక చర్యగా ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. సుమారు

పారిస్ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను చూపుతున్న ట్రంప్

1500 మందికి క్షమాభిక్ష జారీ చేయడంతో పాటు మరో 14 మందికి శిక్షను తగ్గించారు. ట్రంప్ చర్య పోలీసులపై హింసాత్మక దాడులకు పాల్పడిన వ్యక్తులను జైలు నుండి విడుదల చేయడానికి మార్గాన్ని సుగమం చేసింది. 2020 ఎన్నికల్లో ఓటమి పాలవడంతో ట్రంప్ మద్దతుదారులు పోలీసులను గాయపర్చడంతో పాటు అమెరికా అధ్యక్ష భవనంపై దాడికి యత్నించిన సంగతి తెలిసిందే. వీళ్ళ బందీలు అని వైట్‌హౌస్‌లోని తన వ్యక్తిగత కార్యాలయంలో పేపర్స్‌పై సంతకం చేస్తూ ట్రంప్ పేర్కొన్నారు. త్వరలోనే పలువురికి విముక్తి లభిస్తుందని అన్నారు. 2020 జనవరి 6 నాటి దాడి చరిత్రను తిరగరాసేలా ట్రంప్ చేసిన సంవత్సరాల తరబడి ప్రచారానికి ఈ క్షమాపణలు పరాకాష్ట. ఈ దాడిలో 100 మందికి పైగా పోలీసు అధికారులు గాయపడ్డారు. రాడ్లు, బ్యాట్‌లు, పెప్పర్ స్ప్రేతో ట్రంప్ మద్దతుదారులు భద్రతా బలగాలను చుట్టుముట్టాయి. క్షమాభిక్ష ఊహించినదే అయినప్పటికీ.. ఉత్తర్వులు జారీ చేసిన వేగం, పరిధి దేశ చరిత్రలో చీకటి రోజులలో ఒకటిగా వర్ణించిన అధ్యక్ష భవనంపై దాడి నిందితులను జవాబుదారీగా ఉంచేందుకు న్యాయశాఖచేసిన ప్రయత్నాన్ని ట్రంప్ చర్య నాశనం చేసింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) నుంచి కూడా అమెరికా తప్పుకుంటుందని అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మొదటి రోజునే ట్రంప్ ప్రకటించారు. వచ్చే 12 మాసాల్లో ఈ ఐరాస గ్లోబల్ పబ్లిక్ హెల్త్ ఏజెన్సీ నుంచి బయటకు వచ్చేందుకు వీలుగా ఎగ్జికుట్యూబిట్ ఆర్డర్‌ను జారీ చేసే యత్నాలు మొదలయ్యాయి.

ఐద్వా నేత నివాసం దగ్ధానికి యత్నం

విరుధునగర్ : తమిళనాడులో విరుధునగర్‌లో ఐద్వా నేత ఎల్. జయ నివాసాన్ని దగ్ధం చేయడానికి కొంత మంది గుర్తు తెలియని దుండగులు ప్రయత్నించారు. కుటుంబ సభ్యులు సకాలంలో స్పందించి ఈ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ సంఘటన పూర్తి వివరాల ప్రకారం.. విరుధునగర్ పట్టణ ఐద్వా అధ్యక్షులు, సిపిఎం కార్యకర్త కూడా అయిన జయ స్థానిక ప్రజల సమస్యలపై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే దీన్ని జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు ఈ నెల 19వ రాత్రి జయ నివాసంపై పెట్రోల్ పోసి నిప్పటించారు. మంటలు చెలరేగడంతో వెంటనే మేల్కొన్న కుటుంబ సభ్యులు వాటిని ఆర్పివేశారు. ఈ ఘటనను సిపిఎం విరుధునగర్ జిల్లా కార్యదర్శి ఎ.గురుసామి తీవ్రంగా ఖండించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న వారిని బెదిరించేందుకే ఇలాంటి నీచమైన చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. గతంలో పార్టీ పట్టణ మాజీ కార్యదర్శి ఎల్.మురుగన్ ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాలను కూడా తగులబెట్టారని గుర్తు చేశారు. ప్రజా శాంతికి విఘాతం కలిగించే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మధ్యప్రదేశ్‌లో దారుణం

- మహిళను బూట్లతో తన్నిన అధికారి

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. భూమిని ఆన్‌లైన్ రిజిస్టర్ చేసుకునేందుకు వచ్చిన ఓ మహిళను రెవెన్యూ అధికారి బూట్లతో తన్నారు. భింద్ జిల్లా గోహద్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఈ ఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో యంత్రాంగం ఆ అధికారిని సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంది. మహిళను బూట్లతో తన్నిన అధికారిని సస్పెండ్ చేసినట్లు గోహద్ సబ్‌డివిజనల్ ఆఫీసర్ (ఎస్‌డిఎం) పరాగ్‌జైన్ తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కిషోర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల ప్రకారం.. తమ భూమిని ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు 52 ఏళ్ల మహిళ, తన భర్తతో కలిసి సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లింది. ఆన్‌లైన్ ప్రక్రియ చేసేదిలేదంటూ (అసిస్టెంట్ గ్రేడ్ 3) ఉద్యోగి నావల్ కిషోర్ గౌడ్ మహిళతో వాగ్వివాదానికి దిగాడు. గత ఆరు నెలలుగా తహసీల్దార్ కార్యాలయానికి వస్తున్నా పట్టించుకోవడం లేదని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఆగ్రహించిన కిషోర్ గౌడ్ మహిళను బూట్లతో తన్నాడు.

ఆర్‌ఎంఎస్ కార్యాలయాలను కొనసాగించాలి

- కేంద్రానికి పినరయి విజయన్ లేఖ

తిరువనంతపురం : రిజిస్టర్డ్ మెయిల్ సర్వీస్ (ఆర్‌ఎంఎస్) కార్యాలయాలను స్పీడ్ పోస్ట్ హబ్‌లతో విలీనం చేసే విషయాన్ని సమీక్షించేందుకు జోక్యం చేసుకోవాల్సిందిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియాను కోరారు. కేరళలో కొన్ని ఆర్‌ఎంఎస్ కార్యాలయాలను కొనసాగించాల్సిందిగా కోరారు. ఈ మేరకు ఆయన సింధియాకు ఒక లేఖ రాశారు. ఆర్‌ఎంఎస్ కార్యాలయాలను స్పీడ్ పోస్ట్ ప్రాసెసింగ్ హబ్‌లతో విలీనం చేయాలని తంతి తపాలా శాఖ నిర్ణయించిందని, స్పీడ్ సర్వీసెస్‌లతో రిజిస్టర్స్ పోస్ట్ సర్వీస్‌లను మిళితం చేయాలని నిర్ణయించిందని చెప్పారు. దీనివల్ల కేరళలో 12 ఆర్‌ఎంఎస్ కార్యాలయాలు శాశ్వతంగా మూతపడతాయి. మొత్తంగా దేశంలో 312 ఆర్‌ఎంఎస్ కార్యాలయాలు మూతపడతాయి. ఆర్‌ఎంఎస్ సేవలపై రాష్ట్రంలో చాలా మంది వినియోగదారులు ఆధారపడి వున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో ఆర్‌ఎంఎస్ కార్యాలయాలు మూతపడితే వాటి ప్రభావం మొత్తంగా పోస్టల్ వ్యవస్థ సామర్థ్యంపై ప్రతికూలంగా పడుతుందని ముఖ్యమంత్రి ఆ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆర్‌ఎంఎస్ చేసే గణనీయమైన సేవలు, పోషించే కీలక పాత్రను దృష్టిలో వుంచుకుని ఆరు ప్రాంతాల్లో ఆర్‌ఎంఎస్ కార్యాలయాలను కొనసాగించాలని విజయన్ ఆ లేఖలో కోరారు.

గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

- ఇవై ఇండియా సిఇఓ రాజీవ్‌మెమానితో లోకేష్ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గ్లోబల్ డెలివరి సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ఇవై ఇండియా సిఇఓ, సిఐఐ ప్రెసిడెంట్ (డిజిగ్నేట్) రాజీవ్ మెమానిని కోరారు. దావోస్ పర్యటనలో భాగంగా మంగళవారం బెల్వేడేర్‌లో లోకేష్ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ఐటిపూల్ కలిగిన ఎపిలో ఎఐ, డీప్‌టెక్ పరిశోధనలపై దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఐటి నిపుణులు ఉన్నారని అన్నారు. విశాఖ, తిరుపతిలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఐటి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్టణంలో బ్యాకెండ్ ఐటి కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే అక్కడ ఉన్న బలమైన మౌలిక సదుపాయాల ప్రయోజనాన్ని పొందే అవకాశముందన్నారు. వివిధ రకాల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్రంలో స్థానిక విశ్వవిద్యాలయాలు, సంస్థల భాగస్వామ్యంతో ఎఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీతోసహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికల్లో నైపుణ్యాభివృద్ధికి ఎపి ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని రాజీవ్‌మెమానిని కోరారు. ఇవూ ఇండియా సిఇఓ రాజీవ్‌మెమాని మాట్లాడుతూ తమ సంస్థ ఇండియాలోని ముంబై, న్యూ ఢిల్లీ, బెంగళూరు వంటి ప్రధాన నగరాలతో సహా పలు ప్రాంతాల్లో వివిధ పరిశ్రమలకు అవసరమైన వృత్తిపరమైన సేవలను అందిస్తోందన్నారు. దేశంలో ప్రైవేట్ ఈ క్విటీ, వెంచర్ క్యాపిటల్ ట్రెండ్‌లను హైలెట్ చేస్తూ ఇవై-ఐవిసిఎ నివేదిక వంటి పరిశ్రమ నివేదికలను వెలువరిస్తోందన్నారు. ఇటీవలే తమ సంస్థ ఎఐ రంగంలో 1.5 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఇవైఎఐ ప్లాట్ ఫామ్‌ను ప్రారంభించిందన్నారు. ఎపి ప్రభుత్వ విజ్ఞప్తిపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని రాజీవ్‌మెమాని పేర్కొన్నారు.

ప్రస్తుత విధానాన్నే కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదులు తదితరాలపై చర్చ జరిగింది. ప్రస్తుతం కొనసాగుతోన్న 66:34 నిష్పత్తిలోనే రెండు రాష్ట్రాలకు కృష్ణా జలాల పంపకం జరుగుతుందని బోర్డు చైర్మన్ అతుల్ జైన్ స్పష్టం చేశారు. పరిస్థితులను బట్టి తెలంగాణకు వాటా పెంచేందుకు పరిశీలిస్తామన్నారు. సమావేశం అనంతరం మీడియాతో ఆంధ్రప్రదేశ్ ఇఎన్‌సి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రతిపాదించిన 50:50 నిష్పత్తిని అంగీకరించబోమన్నారు. 66:34 నిష్పత్తి ప్రకారమే కొనసాగించాలని, కృష్ణా బోర్డు కార్యాలయాన్ని ఎపికి తరలించాలని కోరామని చెప్పారు. శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థతో మోడల్ స్టడీస్ చేయించాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిపారు. ఆ ఫలితాలు వచ్చే వరకు వచ్చే సీజన్‌కు అవసరమయ్యే అత్యవసర మరమ్మతులు చేపడతామన్నారు.

మీడియాతో తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా మాట్లాడుతూ కృష్ణా జలాల్లో 66:34 నిష్పత్తి నీటి వాటాపై నిరసన తెలిపామని చెప్పారు. ఒక సంవత్సరం కోసం ఏర్పాటు చేసుకున్న సర్దుబాటును ఇంకా కొనసాగించడం న్యాయమంటూ అభ్యంతరాన్ని తెలియజేశామని చెప్పారు. గతంలో బోర్డు సూచించిన మేరకు 11 ప్రాంతాల్లో టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ ఇఎన్‌సి అనిల్‌కుమార్ మాట్లాడుతూ నాగార్జునసాగర్ నుంచి సిఆర్‌పిఎఫ్ బలగాలను ఉపసంహరించుకోవాలని కోరామని, ఇందుకు బోర్డు రెండు నెలల సమయం కోరిందని తెలిపారు. శ్రీశైలం డ్యాం స్లూయిజ్‌కు మరమ్మతులు చేయిస్తామని బోర్డు చైర్మన్ చెప్పినట్టు వివరించారు.

దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ గుబులు

(మొదటి పేజీ తరువాయి)

మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాదిలో జనవరి 20 నాటికి రూ.58వేల కోట్ల ఈక్విటీలను విదేశీ సంస్థాగత మదుపర్లు వెనక్కి తీసుకున్నారు. ఇది భారత మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతోంది. 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కార్పొరేట్ కంపెనీల ఫలితాలు ఆశించినవిధంగా లేవని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ మరింత పతనం కావడం ఆందోళనకరం. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 14 దిగజారి 86.59కు పడిపోయింది. ట్రంప్ టారీఫ్‌ల భయాలు రూపాయిని ఒత్తిడికి గురిచేశాయి.

మూడు సూచీలు తప్పా..

సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, ఎన్‌టిపిసి, అదాని పోర్ట్స్, ఐసిఐసిఐ బ్యాంక్, ఎస్‌బిఐ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. డిసెంబర్‌లో జొమాటో నికర లాభాలు 57 శాతం పతనం కావడంతో.. ఆ కంపెనీ సూచీ 11 శాతం పతనమైంది. బిఎస్‌ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 2 శాతం చొప్పున పతనమయ్యాయి. అన్ని రంగాలూ నష్టాలను చవిచూశాయి. నిఫ్టీలో రియల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు అత్యధికంగా 4 శాతం క్షీణించాయి. బ్యాంక్, ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్ సూచీలు 2 శాతం మేర కోల్పోయాయి.

ఒడిశా - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భారీ 'ఎన్‌కౌంటర్'

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ, ఆ దిశగా భద్రతా బలగాలను ఉసిగొల్పుతున్నారు. ఈ ఏడాది జనవరిలో ఇప్పటికే వేర్వేరు ఎదురుకాల్పుల్లో 40 మంది మావోయిస్టులు మరణించారు. ఈ నెల 16న ఒకే రోజు బీజాపూర్ జిల్లాలో 12 మంది మావోయిస్టులను అంతమొందించినట్లు ప్రభుత్వ బలగాలు ప్రకటించగా..ఈ ఎన్‌కౌంటర్‌లో 18 మంది చనిపోయినట్లు మావోయిస్టుల నుంచి వెలువడిన లేఖలో పేర్కొన్నారు. గతేడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్ల ఘటనల్లో 219 మంది మావోయిస్టులు చనిపోయారు. 2026 మార్చి నాటికి నక్సల్స్ రహిత భారత్ తమ లక్ష్యమని అమిత్ షా, మోడీ ఇతర బిజెపి పెద్దలు రంకెలేస్తున్నారు. మావోయిస్టుల సమస్యకు శాంతియుత మార్గాల్లో పరిష్కారం అన్వేషించకుండా ఇలా హింసాయుత మార్గంలో తుపాకీ గొట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని ఆశించడం సమస్యను మరింత జటిలం చేస్తుందని పౌర హక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. శాంతియుత మార్గంలోనే ఈ సమస్యకు రాజకీయ పరిష్కారం కనుగొనాలని న్యాయ నిపుణులు సైతం కోరుతున్నారు.

అమెరికా అధ్యక్ష పీఠంపై అబద్ధాలకోరు

- 'లై మీటర్'లో ట్రంప్ రికార్డు

వైట్‌హౌస్ : డోనాల్డ్ ట్రంప్ మళ్లీ శ్వేతసౌధంలోకి అడుగుపెట్టడంతో అమెరికన్ మీడియా వాస్తవాలను శోధిస్తోంది. జనవరి 20, 2025న క్యాపిటల్ హిల్ రోటుండాలో ఆయన ప్రమాణ స్వీకారం చేశాక రెండు ప్రసంగాలు చేశారు. రోటుండాలో మొదటి ప్రసంగం చేయగా.. రెండో ప్రసంగాన్ని విముక్తి హాల్‌లో అమెరికా అధ్యక్షుడి హోదాలో తన మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ రెండింటి మధ్య ఏకంగా 20 అబద్ధాలను ప్రజల ముందుంచారు. దీంతో ట్రంప్ తన మొదటి పదవీకాలంలో కంటే రెండో పదవీకాలంలో 'లై మీటర్'లో మెరుగ్గా రాణిస్తారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి ?

వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం.. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా తన మొదటి పదవీకాలంలో 30,573 తప్పుడు లేదా తప్పుదారి పట్టించే వాదనలు చేశారు. అమెరికన్ మీడియా సంస్థలు, నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ట్రంప్ ప్రసంగంలో 20 తప్పుడు వాస్తవాలను ప్రస్తావించినట్టు సీఎన్ఎన్ గుర్తించింది.

సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. ఆర్థిక వ్యవస్థ, వలసలు, విదేశాంగ వ్యవహారాలు, ఎలక్ట్రానిక్ వాహనాలు, 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ట్రంప్ చేసిన కొన్ని వాదనలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయి. 2016 నుంచి 2020 వరకు ఆయన మొదటి పదవీకాలానికి అనేక అమెరికన్ మీడియా సంస్థలు 'లై మీటర్' లేదా ట్రూత్-ఓ-మీటర్‌ను ప్రవేశపెట్టాయి. ట్రంప్ ప్రసంగం చేసినప్పుడల్లా, ఈ మీడియా సంస్థలు ఆయన ఎన్ని తప్పుడు వాస్తవాలను ప్రస్తావించారో లెక్కపెట్టేవి.

ట్రంప్ మొదటి పదవీకాలంలోని మొదటి వంద రోజుల్లో 492 అనుమానాస్పద వాదనలను నమోదు చేసినట్టు వాషింగ్టన్ పోస్ట్ జనవరి 2021లో ఒక నివేదికలో తెలిపింది. అమెరికా 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన చేసిన రెండు ప్రసంగాల నుంచి బయటపడిన కొన్ని అబద్ధాలేంటో పరిశీలిద్దాం.

1. 'క్యాచ్ అండ్ రిలీజ్' పద్ధతిని అంతం చేస్తానని ట్రంప్ పేర్కొన్నారు.

'పట్టుకుని వదిలేసే' పద్ధతిని అంతం చేయడానికి ఒక కార్యనిర్వాహక ఉత్తర్వు జారీ చేస్తానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నారు. అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక ప్రకారం.. 'క్యాచ్ అండ్ రిలీజ్' అనే పదం అమెరికా



ప్రభుత్వం రూపొందించిన ఏదైనా నిర్దిష్ట చట్టం లేదా విధానాన్ని సూచించదు. దీని గురించి స్పష్టమైన వివరణ అందుబాటులో లేదు.

2. బైడెన్ పదవీకాలంలో రికార్డు ద్రవ్యోల్బణం యొక్క వాదన

బైడెన్ పరిపాలనలో అమెరికా రికార్డు స్థాయిలో ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొందని, దీనికి ఇంధన ధరలు పెరగడం కారణమని ట్రంప్ పేర్కొన్నారు. ఏపీ నివేదిక ప్రకారం, 2022 వేసవిలో యూఎస్ ద్రవ్యోల్బణం రేటు నాలుగు దశాబ్దాల గరిష్ట స్థాయి 9.1 శాతం వద్ద ఉంది. డిసెంబర్ 2024లో ఇది 2.9 శాతానికి పడిపోయింది. ది గార్డియన్ నివేదిక ప్రకారం.. అమెరికాలో అత్యధిక ద్రవ్యోల్బణ రేటు 1920లో 23.7 శాతం.

3. పనామా కాలువపై చైనా నియంత్రణ ఉందని ట్రంప్ పేర్కొన్నారు.

పనామా కాలువను అమెరికా తిరిగి స్వాధీనం చేసుకోవాలనే తన కోరికను కూడా అమెరికా అధ్యక్షుడు వ్యక్తం చేశారు. పనామా కాలువను చైనా నిర్వహిస్తోందని, అమెరికా నుంచి అధిక రుసుములు వసూలు చేస్తున్నారని ట్రంప్ చేసిన వాదనలను పనామా కాలువ నిర్వాహకుడు రికార్టే వాస్క్వెజ్ తోసిపుచ్చారు. కాలువ నిర్మాణంలో 38,000 మంది మరణించారని ట్రంప్ పేర్కొన్నారు. పనామా కాలువ నిర్మాణంలో అధికారిక మరణాల సంఖ్య దాదాపు 5,600. వీరిలో ఎక్కువ మంది ఆంటిగ్వా, బార్బడోస్ , జమైకా వంటి కరేబియన్ దీవులకు చెందిన కార్మికులు.

పనామా కాలువను చైనా నిర్వహించడం లేదని రికార్టే వాస్క్వెజ్ అన్నారు. కాలువకు ఇరువైపులా ఉన్న ఓడరేవులలో పని చేస్తున్న చైనా కంపెనీలు 1997లో బిడ్డింగ్ ప్రక్రియను గెలుచుకున్న హాంకాంగ్ కన్సార్టియంలో భాగమని కూడా ఆయన అన్నారు. అమెరికన్, తైవాన్ కంపెనీలు కాలువ యొక్క ఇతర భాగాలను నిర్వహిస్తున్నాయని ఆయన అన్నారు. తటస్థ ఒప్పందం కారణంగా పనామా కాలువ అమెరికా జెండా ఉన్న నౌకలకు ఎలా అనుకూలంగా వ్యవహరించలేదో వాస్క్వెజ్ నొక్కి చెప్పారు. ఈ కారణంగా యూఎస్ నుంచి వచ్చే అభ్యర్థనలు నిత్యం తిరస్కరణకు గురవుతున్నాయి. అయితే, పనామా కాలువ అమెరికన్ యుద్ధనౌకలకు అనుకూలంగా వ్యవహరిస్తుంది.

4. ఎలక్ట్రిక్ వాహన ఆదేశాన్ని రద్దు చేయాలని పిలుపు

తన పరిపాలన ఎలక్ట్రిక్ వాహనాల ఆదేశాన్ని రద్దు చేస్తుందని ట్రంప్ అన్నారు. అయితే, అలాంటి ఆదేశం లేదు. 2023 ఏప్రిల్‌లో యూఎస్ పర్యావరణ పరిరక్షణ సంస్థ ప్రయాణీకుల వాహనాల నుంచి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలపై పరిమితిని నిర్ణయించింది. 2032 నాటికి యూఎస్ లో అమ్ముడవుతున్న కొత్త వాహనాల్లో 67 శాతం విద్యుత్ వాహనాలైతే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలపై ఈ పరిమితిని చేరుకోవచ్చని ఏజెన్సీ తెలిపింది. అయితే, ఈ నియమం వాహన తయారీదారులను ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలకు సహకరించమని బలవంతం చేయదు.

5. 2020 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలు

ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తన మొదటి ప్రసంగంలో.. 2020 ఎన్నికలు పూర్తిగా రిగ్గింగ్ జరిగాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ట్రంప్ సొంత అటార్నీ జనరల్ సహా ఇతర అధికారులు ఎన్నికల ప్రక్రియను సమీక్షించి.. అది న్యాయమైనదని తేల్చారు. బైడెన్ ఎలక్టోరల్ కాలేజీలో 306 ఓట్లతో గెలుపొందగా, ట్రంప్ 232 ఓట్లతో గెలిచారని, 7 మిలియన్లకు పైగా బ్యాలెట్ పత్రాలతో ఎన్నికల్లో విజయం సాధించారని అసోసియేటెడ్ ప్రెస్ నివేదించింది. స్వింగ్ స్టేట్స్‌లో రీకౌంటింగ్ బైడెన్ విజయాన్ని నిర్ధారించింది.

6. చైనాపై సుంకాలను ప్రకటించిన ట్రంప్.. మొదటి పదవీకాలంలో విధించిన సుంకాల ద్వారా చైనా నుంచి వందల బిలియన్ డాలర్లు అమెరికా పొందిందని ట్రంప్ తప్పుగా పేర్కొన్నారు. సీఎన్ఎన్ అతని వాదనను వాస్తవ తనిఖీ చేసింది. సుంకాలను చైనా కాదు. యూఎస్ దిగుమతిదారులే చెల్లించారని పేర్కొంది. చైనాపై ట్రంప్ విధించిన సుంకాల ద్వారా వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగాన్ని అమెరికన్ దిగుమతిదారులు చెల్లించారని అనేక అధ్యయనాలు చూపించాయని సీఎన్ఎన్ కూడా నివేదించింది.

7. ఈయూతో అమెరికా వాణిజ్యం దాదాపు చాలా తక్కువ.

ఈయూ కార్లు, వ్యవసాయ ఉత్పత్తులు లేదా అమెరికా నుంచి దాదాపు మరేదైనా దిగుమతి చేసుకోదని ట్రంప్ పేర్కొన్నారు. వాస్తవమేమిటంటే యూరోపియన్ యూనియన్‌లో వాణిజ్య ఆంక్షలు అమలులో ఉన్నాయి, దీనివల్ల అమెరికన్ కంపెనీలు తమ ఉత్పత్తులను యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేయడం కష్టమవుతుంది. ఈ విషయంలో ట్రంప్ ప్రకటన అతిశయోక్తి. దీనికి విరుద్ధంగా, యూఎస్ 2023లో ఈయూలోకి 639 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన వస్తువులు , సేవలను ఎగుమతి చేసింది.

8. ఇతర దేశాల నుంచి అమెరికాలో ఆశ్రయం పొందుతున్న ప్రమాదకరమైన నేరస్థులు

అమెరికాలో ప్రమాదకరమైన నేరస్థులు రక్షించబడుతున్నారని, వీరిలో చాలా మంది జైళ్లు , మానసిక సంస్థల నుంచి వచ్చి అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తారని ట్రంప్ పేర్కొన్నారు. ది గార్డియన్ నివేదించినట్టుగా అనేక యూఎస్ నగరాల్లో వలసదారులు అధికంగా వచ్చారు, కానీ చాలా మంది ప్రజలు చట్టబద్ధంగా, అగ్రరాజ్యంలో ఉండటానికి అనుమతితో వచ్చారు. ఎందుకంటే వారి కేసులు కోర్టులలో విచారణలో ఉన్నాయి.

9. టారిఫ్ కోసం ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీస్‌ను తీసుకురావాలనే ప్రతిపాదన

తన ప్రారంభోపన్యాసంలో ట్రంప్ మాట్లాడుతూ, 'అన్ని సుంకాలు, ఆదాయాలను వసూలు చేయడానికి ఒక బాహ్య రెవెన్యూ సర్వీస్ సృష్టించబడుతుంది. దీని వలన అమెరికా ప్రభుత్వ ఖజానాకు విదేశీ వనరుల నుంచి భారీ మొత్తంలో ఆదాయం వస్తుంది. ఈ సుంకాలకు అమెరికన్ వినియోగదారులు పాక్షికంగా చెల్లిస్తారని ఆర్థికవేత్తలను ఉటంకిస్తూ ఏపీ తెలిపింది. కానీ విదేశీ ఉత్పత్తులు అమెరికన్ వినియోగదారులకు ఖరీదైనవిగా మారకపోతే ఉత్పత్తి పెరుగుదలపై సుంకాలు ఎటువంటి ప్రభావాన్ని చూపవు.

సగటున రోజుకు ఆరు అబద్ధాలు

వాషింగ్టన్ పోస్ట్ నివేదిక ప్రకారం.. ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా తన మొదటి పదవీకాలం మొదటి సంవత్సరంలో సగటున రోజుకు 6 తప్పుడు వాదనలు చేశారు. రెండవ సంవత్సరంలో రోజుకు సగటున 16 అబద్ధాలను వాస్తవాలుగా నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ సంఖ్య మూడవ సంవత్సరంలో 22కి, నాల్గవ సంవత్సరంలో 39కి చేరుకుంది. ఈ విధంగా చూస్తే, తన రెండవ పదవీకాలం మొదటి రోజే 20 తప్పుడు వాదనలు చేయడం ద్వారా తన పాత రికార్డులను బద్దలు కొడతారన్న చర్చ అంతర్జాతీయ మీడియాల్లో నడుస్తోంది.

सत्यमेव जयते
Government of India

బేటీ బచావో బేటీ పఢావో

బేటీ బచావో బేటీ పఢావో

10 సంవత్సరాల

పరివర్తన చెందిన ఆలోచన
పరివర్తన చెందిన దేశం

కుమార్తెలు

పరిణామం చెందింది

- బేటీ బచావో బేటీ పఢావో దేశవ్యాప్తంగా ప్రచారంగా మారింది. పుట్టినప్పటి నుండే కుమార్తెలకు సాధికారత కల్పించే లక్ష్యాన్ని దేశం ప్రారంభించింది
- 2014-15లో 918గా ఉన్న జనన లింగ నిష్పత్తి 2022-2023లో 933కి పెరిగింది
- కుమార్తెల ఉజ్వల భవిష్యత్తు కోసం 4.1 కోట్లకు పైగా సుకన్య సమృద్ధి ఖాతాలు తెరవబడ్డాయి

విద్యావంతులు

- 97% ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఉన్నాయి, నిరంతర విద్యను నిర్ధారిస్తాయి
- సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు వైద్య కోర్సులలో దాదాపు సగం ప్రవేశాలలో కుమార్తెలు ఉన్నారు
- సైనిక్ పాఠశాలల నుండి సాయుధ దళాల వరకు, బాలికలకు తలుపులు తెరవబడ్డాయి

ఉత్తమమైనది

- ప్రధానమంత్రి ముద్ర యోజన లబ్ధిదారులలో 70% మంది మహిళలు; ఇప్పటివరకు, 34 కోట్ల మంది మహిళలు రుణాలు పొందారు, వ్యవస్థాపకతకు ప్రోత్సాహం లభించింది
- 10 కోట్లకు పైగా గ్రామీణ మహిళలు స్వయం సహాయక బృందాలలో చేరడం ద్వారా స్వావలంబన పొందారు
- 48% స్టార్టప్‌లకు కనీసం ఒక మహిళా డైరెక్టర్ ఉన్నారు
- అంతరిక్షం నుండి క్రీడల వరకు, కుమార్తెలు భారతదేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చారు
- 3 కోట్లకు పైగా మహిళలు పీఎం ఆవాస్ యజమానులు అయ్యారు

cbc 46101/13/0010/2425

ప్రతి రంగంలోనూ కుమార్తెల భాగస్వామ్యం పెరిగింది, వారు వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68